మీ గళం..మా కళం...

# నమస్తే హైదరాబాద్

NAMASTHE HYDERABAD

తెలుగు దిన పత్రిక

RNI No: APTEL/2012/45237

| రంగారెడ్డి | బుధవారం | 16-07-2025 | సంపుటి : 14 | సంచిక :40 | పేజీలు :8 | వెల : 3 రూ |
|---|---|---|---|---|---|---|
| RangaReddy | Wednesday | 16-07-2025 | Volume :14 | Issue:40 | Pages:8 | Cost : 3 |


విలేకరులు కావలెను

నిత్యనూతనంగా వెలువడుతూ
విశేష ప్రజాధరణ పొందుతున్న
నమస్తే హైదరాబాద్
తెలుగు దిన పత్రికకు
తెలంగాణ రాష్ట్రంలోని అన్ని
జిల్లా, మండల కేంద్రాలలో
విలుకరులు కావలెను.

సీనియర్‌లకు ప్రాధాన్యం
కొత్తవారికి అవకాశం
Ph: 9912580066

## స్పేస్ నుంచి భూమిపైకి తిరిగొచ్చిన శుభాన్షు శుక్లాను అభినందించిన ప్రధాని మోదీ!






అంతరిక్షం నుంచి భూమికి తిరిగి వచ్చిన గ్రూప్ కెప్టెన్ శుభాన్షు శుక్లాను ప్రధాని నరేంద్ర మోదీ అభినందించారు. అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రాన్ని సందర్శించిన భారతదేశపు మొట్టమొదటి వ్యోమగామిగా శుభాన్షు శుక్లా కొత్త చరిత్ర సృష్టించాడు. తన అంకితభావం, ధైర్యం మార్గదర్శక స్ఫూర్తి ద్వారా బిలియన్ల కలలను నిజం చేశారు. ఇది భారత మానవ అంతరిక్ష విమాన మిషన్ %-% గగన్‌యాన్ వైపు మరో మైలురాయిని సూచిస్తుందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. ఈ విషయాన్ని ప్రధాని ఎక్స్ వేదికగా తన అధికారిక అకౌంట్‌లో పోస్ట్ చేశారు.

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ శుభాన్షు శుక్లాను అభినందిస్తూ.. "చారిత్రాత్మక మిషన్ నుండి భూమికి తిరిగి వస్తున్న గ్రూప్ కెప్టెన్ శుభాన్షు శుక్లాను యావత్ దేశంతో పాటు నేను స్వాగతిస్తున్నాను. అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రాన్ని సందర్శించిన భారతదేశపు మొట్టమొదటి వ్యోమగామిగా, ఆయన తన అంకితభావం, ధైర్యం మరియు మార్గదర్శక స్ఫూర్తి ద్వారా బిలియన్ల కలలను ప్రేరేపించారు. ఇది మన స్వంత మానవ అంతరిక్ష విమాన మిషన్ %-% గగన్‌యాన్ వైపు మరో మైలురాయిని సూచిస్తుంది" అని అన్నారు.

## ఢిల్లీకి చేరిన తెలుగు రాష్ట్రాల

# నీటి పంచాయితీ



తెలుగు రాష్ట్రాల జల జగడం ఢిల్లీకి చేరింది. ఏపీ, తెలంగాణ సీఎంలతో భేటీ ఏర్పాటు చేసింది కేంద్ర ప్రభుత్వం. మరి ఈసారైనా గోదావరి, కృష్ణా జలాల లెక్కలు తేలేనా? బనకచర్ల భవిష్యత్ ఎలా ఉండబోతుంది? బేసిన్లు, భేషజాలకు పోకుండా చర్చిస్తారా? అనేది ఆసక్తికరంగా మారింది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ మధ్య నీటి పంచాయితీకి ఫుల్ స్టాప్ పెట్టేందుకు సిద్ధమైంది కేంద్రం. రెండు రాష్ట్రాల మధ్య నీటి వాటాలు, వినియోగంపై చర్చించేందుకు హై లెవల్ మీటింగ్ ఏర్పాటు చేసింది. రేపు మధ్యాహ్నం రెండున్నరకు ఈ భేటీ జరగబోతుంది. ఏపీ, తెలంగాణ సీఎంలు తమ డెలిగేషన్‌తో పాటు అజెండాతో రావాలని సమాచారం ఇచ్చింది కేంద్ర జలశక్తి శాఖ. ఇప్పటికే సీఎం చంద్రబాబు ఢిల్లీలోనే ఉన్నారు. ఇవాళ ఆయన పలువురు కేంద్ర మంత్రులను కలవబోతున్నారు. బనకచర్లపై చర్చించేందుకు.. కేంద్ర జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్‌తో కూడా సమావేశం కానున్నారు. ఇదే సమయంలో తెలంగాణ ముఖ్యమంత్రిని కూడా కేంద్రమంత్రి ఆహ్వానించడంతో ఇవాళ మధ్యాహ్నం సీఎం రేవంత్ ఢిల్లీకి వెళున్నారు. సీఎం వెంట ఇరిగేషన్ మంత్రి ఉత్తమ్, పలువురు ఉన్నతాధికారులు వెళున్నారు. బుధవారం శ్రమశక్తి భవన్‌లో ఈ మీటింగ్ జరగనుంది.

గోదావరి-కృష్ణాలను కలిపే.. బనకచర్లపై ప్రత్యేక ఫోకస్ పెట్టింది ఏపీ ప్రభుత్వం. ఇందుకు సంబంధించిన ప్రపోజల్స్ కేంద్రానికి పంపగా తెలంగాణ ఫిర్యాదుతో పలు అనుమానాలు వ్యక్తం చేస్తూ సెంట్రల్ వాటర్ కమిషన్ ఏపీ ప్రపోజల్స్‌ను తిప్పి పంపింది. దీంతో కేంద్ర సంస్థ వ్యాప్కోస్‌తో సర్వే చేయించిన ఏపీ సర్కార్, ఆ రిపోర్ట్‌ను కేంద్రం ముందు ఉంచేందుకు సిద్ధమైంది. బనకచర్ల ద్వారా కేవలం మిగులు జలాలు, సముద్రంలోకి వెళ్లే వృధా నీటినే 200 టీఎంసీలను వాడుకుంటామని చంద్రబాబు ప్రభుత్వం ముందు నుంచి చెబుతోంది. దీనిపైనే తెలంగాణ ప్రభుత్వం అభ్యంతరం చెబుతోంది. ముందు 2 రాష్ట్రాల కేటాయింపులు, ప్రాజెక్టులు పూర్తి చేసుకుని ఆ తర్వాత మిగులు జలాలపై మాట్లాడదాం అంటోంది. అప్పటివరకు బనకచర్ల అంశం పక్కనపెట్టాలని కేంద్రానికి సూచిస్తుంది. బనకచర్లతో తెలంగాణకు అన్యాయం జరుగుతుందని ఇప్పటికే కేంద్రానికి చాలాసార్లు ఫిర్యాదు చేయడంతో ఈ విషయంలో ఎలా ముందుకెళ్లాలన్న దానిపైనే కేంద్ర మంత్రి మీటింగ్ ఏర్పాటు చేసినట్లు తెలుస్తోంది.

బేసిన్లు, భేషజాలు లేకుండా రెండు రాష్ట్రాల సీఎంలు చర్చిస్తారా? జల జగడానికి ఫుల్ స్టాప్ పెట్టబోతున్నారా అనేది ఇప్పుడు ఆసక్తిగా మారింది. ఇప్పటికే రెండు నదుల్లో నీటి వాటాలు, ప్రాజెక్టులపై చర్చించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. ఇందుకు ఏపీ సీఎం చంద్రబాబు కూడా అంగీకరించారు. ఇక రేపటి భేటీలో ఏం తేలుస్తారు? కృష్ణా, గోదావరి నీళ్లపై ఇద్దరు సీఎంలు ఎలాంటి నిర్ణయం తీసుకోబోతున్నారు? రేపటితోనైనా నీళ్ల పంచాయతీకి ఎండ్ కార్డ్ పడుతుందా లేదా చూడాలి.

## తెలంగాణకు కేంద్రం

# అన్యాయం చేయదు:



కరీంనగర్: తెలంగాణకు కేంద్రప్రభుత్వం అన్యాయం చేయదని కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ ఉద్ఘాటించారు. రెండు తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రుల సమావేశంలో మన తెలంగాణ వాదాన్నిసీఎం రేవంత్‌రెడ్డి గట్టిగా వినిపించాలని కోరారు. కేంద్రానికి రెండు రాష్ట్రాలు సమానమేనని నొక్కిచెప్పారు. బనకచర్ల ప్రాజెక్ట్ వల్ల తెలంగాణకు జరిగే నష్టాన్ని సీఎం రేవంత్‌రెడ్డి వివరించాలని సూచించారు. ఇవాళ(మంగళవారం) కరీంనర్‌లో బండి సంజయ్ పర్యటించారు. పలు కార్యక్రమాల్లో కేంద్రమంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మీడియాతో మాట్లాడారు. బీసీలకు కాంగ్రెస్ ప్రభుత్వం అన్యాయం చేసే కుట్రలు జరుగుతున్నాయని విమర్శించారు. రేవంత్ ప్రభుత్వం చేసే అన్యాయాన్ని బీసీ సంఘాలు ఎందుకు ప్రశ్నించడం లేదని కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. మాజీ సీఎం కేసీఆర్ చేసిన సమగ్ర సర్వేలో బీసీలు 51 శాతం.. కాంగ్రెస్ సర్వేలో మాత్రం 46 శాతమా అని ప్రశ్నించారు. బీసీల్లో ముస్లింలను కలపడం ఏంటని నిలదీశారు. బీసీలకు మీరిచ్చేది కేవలం ఐదు శాతమేనని చెప్పుకొచ్చారు. బీసీ ఆర్డినెన్స్‌ను తాము వ్యతిరేకించమని స్పష్టం చేశారు. బీసీల్లో ముస్లింలను కలిపితే ఆ ఆర్డినెన్స్‌ను మాత్రం అడ్డుకుంటామని హెచ్చరించారు. బీసీలను రేవంత్ ప్రభుత్వం మోసం చేస్తోందని.. ఈ మోసంపై బీసీ సంఘాలు ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నించారు. బీసీల్లో ముస్లింలను కలిపితే.. కేంద్రప్రభుత్వం ఆమోదం తెలపదని కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ పేర్కొన్నారు.

## డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్కకు షాక్..

# బీజేపీ చీఫ్ నోటీసులు..



తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కకు షాక్ తగిలింది. రోహిత్ వేముల ఆత్మహత్మపై అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు గానూ రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు రాంచందర్‌రావు లీగల్ నోటీసులు పంపించారు. బేషరతుగా మూడు రోజుల్లో క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు.క్షమాపణలు చెప్పని పక్షంలో క్రిమినల్ కేసులు ఎదుర్కోవాల్సి ఉంటుందని.. 25 లక్షలకు పరువు నష్ట దావా వేస్తానని హెచ్చరించారు. గతంలో కోర్టు ఇచ్చిన తీర్పు కాపీని బీజేపీ చీఫ్ తరపు న్యాయవాది అటాచ్ చేశారు. నాలుగు రోజుల క్రితం ఢిల్లీలో డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావుపైన సంచలన ఆరోపణలు చేశారు. ఏఐసీసీ హెడ్ క్వార్టర్స్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో సెంట్రల్ యూనివర్సిటీల స్థితిగతులపై మాట్లాడుతూ.. హెచ్‌సీయూ లో విద్యార్థుల ఉద్యమాన్ని అణిచివేసేందుకు ప్రస్తుత రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు రాంచందర్‌రావు ప్రయత్నించారని ఆరోపించారు. బీజేపీ అధిష్ఠానం తెలంగాణ నూతన అధ్యక్షుడిగా రాంచందర్‌రావును ఎంపిక చేయడాన్ని తప్పుపడుతూ.. రోహిత్ వేముల హత్యకు కారకులైనవారికి బీజేపీ ప్రమోషన్లు ఇస్తోందంటూ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. రాంచందర్‌రావు నియామకం ఎంత మాత్రం సమంజసం కాదని కామెంట్ చేశారు. దీనికి కౌంటర్‌గా ఈ రోజు బీజేపీ చీఫ్ లీగల్ నోటీసులు పంపించారు.

## ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నకు నోటీసులు




హైదరాబాద్, జులై 15: ఫోన్ ట్యాపింగ్ వ్యవహారానికి సంబంధించిన కేసులో విచారణకు హాజరు కావాలని ఎమ్మెల్సీ చింతపండు నవీన్ అలియాస్ తీన్మార్ మల్లన్నను సిట్ అధికారులు మంగళవారం నోటీసులు జారీ చేశారు. జులై 17వ తేదీన జూబ్లీహిల్స్‌లోని సిట్ కార్యాలయానికి రావాలని ఆయనకు ఆ నోటీసుల్లో సూచించారు. మరో వైపు ఈ ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రధాన ఆరోపణలు ఎదుర్కొంటున్న రిటైర్డ్ ఐపీఎస్ అధికారి ప్రభాకర్ రావును మంగళవారం సిట్ అధికారులు సుదీర్ఘంగా విచారించారు. అందులోభాగంగా దాదాపు 8 .30 గంటల పాటు ప్రభాకర్ రావును సిట్ అధికారులు ప్రశ్నించారు. ఈ సందర్భంగా ఆయనకు పలు ప్రశ్నలు సంధించి.. పలు కీలక విషయాలు రాబట్టినట్లు తెలుస్తుంది.ఇప్పటికే ఈ ఫోన్ ట్యాపింగ్ కేసులో పలువురు పోలీస్ ఉన్నతాధికారులను సిట్ అధికారులు విచారించారు. ప్రభాకర్ రావు ఆదేశాలతో తాము ఇదంతా చేశామని సిట్ అధికారుల ఎదుట వారంతా స్పష్టం చేసిన సంగతి తెలిసిందే. ఈ ఫోన్ ట్యాపింగ్ కేసు వెలుగులోకి వచ్చిన వెంటనే ప్రభాకర్ రావు అమెరికా వెళ్లి పోయారు. దీంతో విదేశాల నుంచి ఆయన్ని రప్పించేందుకు సిట్ అధికారులు కోర్టును ఆశ్రయించారు.ఆ క్రమంలో ప్రభాకర్ రావు సైతం సుప్రీంకోర్టును ఆశ్రయించారు. దీంతో సుప్రీంకోర్టు కూడా

2 లో

## చిరంజీవి ఇంటి నిర్మాణం ఇష్యూ ఏంటి..?






టాలీవుడ్ అగ్రనటుడు చిరంజీవికి చెందిన జూబ్లీహిల్స్ నివాసంలో జరుగుతున్న పునరుద్ధరణ పనులపై తెలంగాణ హైకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. చిరంజీవి దాఖలు చేసిన పిటిషన్‌పై స్పందించిన హైకోర్టు.. ఆయన నివాస నిర్మాణాలకు సంబంధించి దాఖలైన దరఖాస్తుపై చట్టబద్ధంగా నిర్ణయం తీసుకోవాలని గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (%+ఎవీజ%)

2 లో

## రేవంత్‌కు తలసాని వార్నింగ్!

హైదరాబాద్, జూలై 15 తెలంగాణలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ సర్కార్‌పై బీఆర్ఎస్ మాజీ మంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ విమర్శల దాడికి దిగారు. ఇటీవల రాష్ట్రంలో రేవంత్ సర్కార్ చేపట్టిన కులగణన లెక్కల్లో అనేక తప్పులు ఉన్నాయని ఆరోపించారు. హడావుడిగా



2 లో

## ఒడిశా విద్యార్థిని ఆత్మాహుతి ఘటనపై యుజీసీ కీలక నిర్ణయం

న్యూఢిల్లీ: ఒడిశా లోని ఫకీర్ మోహన్ క్యాంపస్‌లో ప్రొఫెసర్ వేధింపులకు తాళలేక 20 ఏళ్ల బీజేపీ రెండో సంవత్సరం విద్యార్థిని ఒంటిపై నిప్పటించుకుని ఆత్మాహుతికి దిగిన ఘటన తీవ్ర సంచలనమైంది. దీనిపై తీవ్ర నిరసనలు వ్యక్తమవడంతో యూనివర్శిటీ గ్రాంట్ కమిషన్ తక్షణ చర్యలకు దిగింది. ఈ దారుణ ఘటనపై విచారణకు నలుగురు సభ్యులతో కూడిన నిజనిర్ధారణ కమిటీని ఏర్పాటు చేసింది. క్యాంపస్‌లో వేధింపుల ఆరోపణలపైన, వేధింపుల నిరోధక చట్టాలకు అనుగుణమైన చర్యలు అమలవుతున్నాయా వంటి అంశాలపై కమిటీ విచారణ జరిపి దిద్దుబాటు చర్యలకు సిఫారసు చేస్తుంది. అధికారుల సమాచారం ప్రకారం, కాలేజీ హెచ్‌ఓడీ సమీర కుమార్ సాహు తనపై పాల్పడుతున్న లైంగిక వేధింపులను భరించలేక యాజమాన్యం, ప్రిన్సిపాల్‌కు విద్యార్థిని ఫిర్యాదు చేసింది. అయినప్పటికీ వారు స్పందించక పోవడంతో మనోవైదనతో ఆత్మహత్యాయత్నం చేసింది. కాలేజీ కారిడార్‌లోనే నిప్పంటించుకుంది. 95 శాతం కాలిన గాయాలలో భువనేశ్వర్‌లోని ఎయిమ్స్ ఆసుపత్రిలో 60 గంటల సేపు మృత్యువుతో పోరాడి సోమవారం రాత్రి కన్నుమూసింది. ఈ ఘటనకు దారితీసిన పరిస్థితులపై నలుగురు సభ్యుల కమిటీ విచారణ జరిపి, భవిష్యత్తులో ఇలాంటివి పునరావృతం కాకుండా తగిన సూచనలు చేస్తుందని యూజీసీ సెక్రటరీ సుదీప్ సింగ్ జైన్ తెలిపారు. గురు గోవింద్ సింగ్ ఇంద్రప్రస్థ యూనివర్శిటీ ప్రొఫెసర్, యూజీసీ సభ్యుడు రాజ్ కుమార్ మిట్టల్ ఈ కమిటీకి

2 లో

## ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నకు నోటీసులు

ప్రభాకర్‌ను అరెస్ట్ చేయవద్దంటూ ప్రభుత్వానికి స్పష్టం చేసింది. అందులో భాగంగా ప్రభుత్వానికి గడువు సైతం విధించింది. అయితే తమ విచారణలో ప్రభాకర్ రావు నోరు విప్పక పోవడంతో.. సుప్రీంకోర్టుకు వెళ్లాలనే భావనలో సిట్ అధికారులు ఉన్నట్లు తెలుస్తుంది. ప్రభాకర్ రావు వద్ద నుంచి మరిన్ని వివరాలు రాబట్టాలనే కోణంలో సిట్ అధికారులు తమ వంతు ప్రయత్నం చేస్తున్నారు.

## చిరంజీవి ఇంటి నిర్మాణం ఇష్యూ ఏంటి..?

అధికారులను ఆదేశించింది. చిరంజీవి తన ఇంటి పునరుద్ధరణలో భాగంగా నిర్మించిన రిటైన్ వాల్ క్రమబద్ధీకరణ కోసం 2025 జూన్ 5న జీహెచ్ఎంసీకి దరఖాస్తు చేశారు. అయితే, దానిపై అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో.. ఆయన హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. న్యాయస్థానంలో చిరంజీవి తరఫు న్యాయవాది వాదిస్తూ.. 2002లోనే %+%o2 ఇంటి నిర్మాణానికి అనుమతులు పొందామని తెలిపారు. ప్రస్తుతం జరుగుతున్న పునరుద్ధరణ నిర్మాణాలు కూడా చట్టబద్ధమైన చర్యల అనుసరణలో భాగమేనని%ొ% వాటిని పరిశీలించి అధికారికంగా క్రమబద్ధీకరించాలని కోరినప్పటికీ %+ఎవీజ% స్పందించలేదని కోర్టుకు విన్నవించారు. దీనిపై జీహెచ్ఎంసీ తరఫు న్యాయవాది స్పందిస్తూ%ొ% చిరంజీవి దరఖాస్తుపై త్వరలో చట్టపరమైన ప్రక్రియ ప్రారంభిస్తామని హైకోర్టుకు తెలిపారు. అన్ని వాదనలు విన్న ధర్మాసనం%ొ% జీహెచ్ఎంసీ చట్టబద్ధంగా నిర్ణయం తీసుకుని తగిన ఉత్తర్వులు జారీ చేయాలని ఆదేశిస్తూ పిటిషన్ విచారణను ముగించారు. ఈ తీర్పుతో చిరంజీవి ఇంటి నిర్మాణాలకు సంబంధించి క్రమబద్ధీకరణ ప్రక్రియను %+ఎవీజ% వేగవంతం చేసే అవకాశం ఉంది. తదుపరి నిర్ణయం చట్ట నిబంధనలకు అనుగుణంగా తీసుకోవాల్సి ఉంటుంది.

## రేవంత్‌కు తలసాని వార్నింగ్!

అసెంబ్లీలో బీసీ బిల్లు ప్రవేశపెట్టి కేంద్రానికి పంపారని అన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల చట్టబద్ధత కోసం కేంద్రంపై రేవంత్ ప్రభుత్వం ఒత్తిడి తీసుకురావటం లేదని ధ్వజమెత్తారు. తెలంగాణలో బీలకు 42శాతం రిజర్వేషన్లు అమలు కాకుంటే భూకంపం సృష్టిస్తామని హెచ్చరించారు. ఎన్నికల సమయంలో మోసపూరిత హామీలను ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ బీసీలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తుందని మండిపడ్డారు. బీసీ రిజర్వేషన్ల అమలు చేయమంటే ఇప్పుడు ఆర్డినెన్స్ అంటున్నారని... అలాంటప్పుడు బిల్లు ఎందుకు ప్రవేశ పెట్టారని ప్రశ్నించారు. రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్ లో చేర్చి పార్లమెంటులో ఆమోదిస్తేనే చట్టబద్ధత వస్తుందని అన్నారు. 42 శాతం రిజర్వేషన్ బిల్లుకు చట్టబద్ధత కల్పించాకే స్థానిక సంస్థల ఎన్నికలు జరపాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లను అడుక్కోవడానికి తాము యాచకులం కాదని.. ఇది మా బీసీల హక్కు అని అన్నారు.

## ఒడిశా విద్యార్థిని ఆత్మాహుతి ఘటనపై యుజీసీ కీలక నిర్ణయం

సారథ్యం వహిస్తారని చెప్పారు. యూజీసీ మాజీ సభ్యుడు సుష్మా యాదవ్, గుజరాత్ యూనివర్శిటీ మాజీ వైస్ ఛాన్సిలర్ నీరజ్ గుప్తా, యూజీసీ జాయింట్ సెక్రటరీ ఆషిమా మంగ్లా కమిటీ సభ్యులుగా ఉంటారు.

## విద్యుత్ షాక్ తో ఎద్దు మృతి ..

### ఆ కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరు



**దేవరుప్పుల (నమస్తే హైదరాబాద్):** దేవరుప్పుల మండలం పడమటి తండా కు చెందిన ఏ కండియా అనే రైతు మంగళవారం రోజువారి లాగే ఎద్దు మేతకు వెళ్ళింది పొలంలో ఉన్న పక్కనే ట్రాన్స్ఫార్మర్ విద్యుత్ షాక్ తగిలి ఎద్దు అక్కడికక్కడే మృతి చెందింది. విద్యుత్ షాక్ తో మృతి చెందిన ఎద్దును చూసి ఆ రైతు కన్నీరు పెట్టుకున్నారు. ఆ ఎద్దు విలువ లక్ష రూపాయల వరకు ధర ఉంటుందని అన్నారు. రోజువారి కూలీ పనులు చేసుకునే జీవనం కొనసాగించే ఆ కుటుంబానికి సంబంధించిన ఎద్దు చనిపోవడం చాలా బాధాకరం విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యంతో ఈ ఘటన జరిగిందనీ కావున వారు పూర్తి బాధ్యత వహిస్తూ రాష్ట్ర ప్రభుత్వం తరఫున తమ నిరుపేద కుటుంబాన్ని ఆదుకొని లక్ష రూపాయల నష్టపరిహారం చెల్లించాలని ఆ కుటుంబ సభ్యులు అధికారులను వేడుకోవడం జరిగింది.

## నేడు విద్యుత్ సరఫరా అంతరాయం

**ఘట్కేసర్ జూలై 15(నమస్తే హైదరాబాద్)**మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలో బుధవారం (16.07.25) ఘట్కేసర్ ఏ ఈ యశ్వంత్ తెలిపిన ప్రకారం ఉదయం10.00 నుండి 13.00 వరకు విద్యుత్ అంతరాయ ప్రాంతాలు, ఘట్కేసర్ టౌన్ అన్నయ్య. ఉదయం11.00 నుండి 11.30 వరకు విద్యుత్ అంతరాయ ప్రాంతాలు, ఔషపూర్ విలేజ్, ఎస్ కాలేజ్, ప్రిన్స్టన్ కాలేజ్, అంకుశాపూర్ అండ్ ఔషపూర్ అగ్రికల్చర్. మధ్యాహ్నం 14.00 నుండి 17.00 వరకు విద్యుత్ అంతరాయ ప్రాంతాలు, మాధవరం విలేజ్ అండ్ అగ్రికల్చర్. పోచారం మున్సిపల్ పరిధిలో బుధవారం(16.07.25) పోచారం ఏఈ ప్రదీప్ తెలిపిన ప్రకారం ఉదయం10.00 నుండి 1300 వరకు విద్యుత్ అంతరాయ ప్రాంతాలు, వెంకటాద్రి టౌన్షిప్, చౌదరిగుడా, విజయపురి కాలనీ, శివాజీ నగర్, ఓయూ కాలనీ. మధ్యాహ్నం 14.30 నుండి 1730 వరకు విద్యుత్ అంతరాయ ప్రాంతాలు, సింగపూర్ టౌన్షిప్ బ్లాక్ ఢీ 2, డి3, డి 4,సి1, సి2, సి3, ఏ 24 టు ఏ35. విద్యుత్ అంతరాయం కి చింతిస్తూ, ప్రజలు సహకరించగలరు.

# నాగారంలో ప్రభుత్వ కార్యాలయాల మంజూరు పట్ల హర్షం వ్యక్తం చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

**నాగారం నమస్తే హైదరాబాద్: (జూలై 15)** నాగారం మండలం ఏర్పడి తొమ్మిది సంవత్సరాలు అయినప్పటికీ అద్దె భవనాలలో ప్రభుత్వ కార్యాలయాలు నిర్వహిస్తుండడంతో ఇరుకు గదులతో అటు అధికారులు ఇటు ప్రజలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్న సందర్భంలో ఎమ్మెల్యే మందుల సామేల్ చొరవతో నాగారం మండలం తహసీల్దార్ కార్యాలయానికి 3.75 కోట్లు, మండల పరిషత్ కార్యాలయానికి నాలుగు కోట్లు, పోలీస్ స్టేషన్ కార్యాలయానికి 3.50 కోట్లు మంజూరు చేయడంతో నాగారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నాగారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం నాగారం మండలం ఏర్పడిన తొమ్మిది సంవత్సరాల కాలంలో ప్రభుత్వ కార్యాలయాల నిర్మాణం చేపట్టలేదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా పాలన ఏర్పడిన సంవత్సరంన్నర కాలంలోనే ప్రభుత్వ కార్యాలయాల నిర్మాణానికి నిధులు మంజూరు చేయడం పట్ల కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజలు హర్షం వ్యక్తం చేసి స్థానిక ఎమ్మెల్యే మందల సామేల్ కు,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, నీటిపారుదల, ఆహారం మరియు పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి, రోడ్లు భవనాలు మరియు సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో
జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కడారు యాదవ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకులు జాజుల వీరయ్య,మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు



కడారు సోమయ్య,నాగారం గ్రామ శాఖ అధ్యక్షులు మంగడుడ్ల దశరథ,వర్కింగ్ ప్రెసిడెంట్ చిప్పలపెల్లి మల్సూర్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు దున్నపోతుల చంద్ర శేఖర్,ఆకారపు కిష్టయ్య, పేరం రాంబాబు,మంగడుడ్ల లింగయ్య, కడారు రమేష్, కొమ్ము యాకస్వామి, చిప్పలపెల్లి శివ, ఎలుక జయరాజు, ఎలుక గౌతమ్ తదితరులు పాల్గొన్నారు

# ఘట్కేసర్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా రేస్ లక్ష్మారెడ్డి జన్మదిన వేడుకలు







**ఘట్కేసర్ జూలై 15 (నమస్తే హైదరాబాద్)** మేడ్చల్ జిల్లా, ఘట్కేశ్వర్ మున్సిపల్ పరిధి లో లయన్స్ క్లబ్ ఘట్కేసర్ అధ్యక్షులు లయన్ సారా శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో మొట్టమొదటి కార్యక్రమంగా లయన్. రేసు లక్ష్మారెడ్డి జన్మదిన కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా వాసవి టవర్ లయన్స్ క్లబ్బు కార్యాలయంలో కేక్ కటింగ్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.
అనంతరం ఘట్కేసర్ కమ్యూనిటీ హాస్పిటల్లో పేషెంట్స్ కి పండ్లు, బ్రెడ్ పంపిణీ చేయడానికి కమ్యూనిటీ హాస్పిటల్స్ సూపరిండెంట్ డాక్టర్ అనురాధ అనుమతితో పండ్లు, బ్రెడ్ పంపిణీ చేయడం జరిగింది.
ఇలానే లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మునుముందు ఎన్నో సేవా కార్యక్రమాలను చేయదల్చామని లయన్స్ క్లబ్ వైస్ ప్రెసిడెంట్ రేసు లక్ష్మారెడ్డి గారు చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మేడిపల్లి చార్టర్ ప్రెసిడెంట్ వేముల కేశవనాదం గౌడ్, ఇన్చార్జి అశోక్ గుప్తా మహేందర్, మరియాల సందీప్, మహిళా లయన్ మెంబర్స్లలయన్ శారదగౌడ్, లయన్ లావణ్య,లయన్ చందన, లయన్ దుర్గ, ఘట్కేశ్వర్ లయన్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శి లయన్ బచ్చు ప్రమోద్ గుప్తా, కోశాధికారి లయన్ సన్నిధి కృష్ణ ప్రసాద్, వైస్ ప్రెసిడెంట్ లయన్ హిమబిందు, మెంబర్షిప్ కమిటీ చైర్పర్సన్ లయన్ బచ్చు నగేష్ గుప్తా, లయన్ డాక్టర్ జంగయ్య, లయన్ రవిశంకర్, లయన్ బొట్టు కృపానిది, లయన్ మారం లక్ష్మారెడ్డి, లయన్ సిహెచ్ మహేందర్ రెడ్డి, లయన్ సయ్యద్ హమీద్, లయన్ కందకట్ల సుదర్శన్ రెడ్డి, లయన్ హరిబాబు, లయన్ శ్రీలక్ష్మి, లయన్ మాధవి పాల్గొని కార్యక్రమాన్ని దిగ్విజయపరచినందుకు అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ మా క్లబ్ ను డిస్ట్రిక్ట్ 320 ఎఫ్ జిల్లాలోనే మొదటి స్థానంలో తీసుకువస్తామని తెలియజేస్తూ ఘట్కేసర్ లయన్స్ క్లబ్ తరఫున ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది.

# ఇందిరాపార్క్ వద్ద బిసి మహాధర్నాకు బయలుదేరిన బిఆర్ఎస్ శ్రేణులు

### 42 శాతం రిజర్వేషన్లకు బిసి చట్ట బద్ధత కల్పించి ఎన్నికలు నిర్వహించాలి

### పార్టీ జెండా ఊపి బయలుదేరిన బబ్బురీ శ్రీకాంత్ గౌడ్





**జనగామ జిల్లా, దేవరుప్పుల జూలై 15(నమస్తే హైదరాబాద్):** హైదరాబాద్ లోనీ ఇందిరా పార్కు వద్ద బిసి సంఘాల ప్రతినిధులు మహా ధర్నాకు పిలుపునిచ్చిన సందర్భంగా దేవరుప్పుల మండల వ్యాప్తంగా మంగళవారం బిఆర్ఎస్ శ్రేణులు భారీ ఎత్తున ప్రధాన చౌరస్తా వద్దకు చేరుకొని అక్కడినుండి పార్టీ జెండా ఊపి గలమెత్తిన బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు బబ్బూరి శ్రీకాంత్ గౌడ్ ఆధ్వర్యంలో బీసీ మహా ధర్నాకు బయలుదేరారు. ఈ సందర్భంగా బబ్బురి శ్రీకాంత్ గౌడ్ మాట్లాడుతూ..కాంగ్రెస్ పార్టీ కామరెడ్డి బిసి డిక్లరేషన్ ప్రకారం స్థానిక సంస్థల బీసీలకు 42 శాతం రిజర్వేషన్లకు చట్ట భద్రత కల్పించి ఎన్నికలు నిర్వహించాలని అలాగే విద్య ఉద్యోగాలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను అమలు చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు అన్యాయం చేసిందనీ బీసీలంతా ఐక్యతంగా ఉండాలని కోరారు. బీసీలకు న్యాయమైన డిమాండ్లకు అందరు సహకరించాలని బబ్బురి శ్రీకాంత్ గౌడ్ తెలిపారు. బీసీలకు మంత్రి పదవులు కూడా ఇవ్వలేదు మహిళల రిజర్వేషన్ ఎప్పుడు చేస్తారని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బీసీలను ఆదుకోవాలని విద్యా ఉద్యోగుల రిజర్వేషన్ ఎందుకు కల్పించడం లేదని అన్నారు.రాబోయే కాలంలో బిసి రాజ్యం కావాలని బీసీలంతా ముందడుగు వేయాలని డిమాండ్ చేశారు. 42 శాతం బిల్లు రాష్ట్రపతికి పంపించాలని రాష్ట్ర ప్రభుత్వానికి కోరిన బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తీగల దయాకర్ గౌడ్ , మాజీ మండలం పార్టీ అధ్యక్షుడు బస్వ మల్లేష్, అధికారి ప్రతినిధి సుడిగేలా అనుమంతు, వంగ అర్జున్, కోతి ప్రవీణ్, బోనగిరి యాక స్వామి, తోటకూరికి కిష్టయ్య, దశరథ, ఫైండ్ల రవి, తాటిపల్లి మహేష్, మేకల యాదగిరి,వర్రె మధు, వీరాచారి, బస్వ సోమనర్సయ్య, కడబోయిన యాదగిరి, పరశురాములు, రమేష్,బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# మేడ్చల్ మల్కాజ్గిరి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుని రేసులో గడ్డం రవికుమార్..!

### తనకు పదవి కేటాయించాలని మంత్రి శ్రీధర్ బాబుని కలిసి విన్నవించిన గడ్డం రవికుమార్

**ఉప్పల్, జూలై 15 ( నమస్తే హైదరాబాద్ ):**రాష్ట్ర మంత్రి, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఇంచార్జి మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ను సీనియర్ కాంగ్రెస్ నాయకులు జనంపల్లి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ఉప్పల్ నియోజకవర్గ సీనియర్ కాంగ్రెస్ నాయకులు గడ్డం రవికుమార్ మర్యాదపూర్వకంగా కలిసి జిల్లా పార్టీ కార్యక్రమాల గురించి చర్చించారు. మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ అధ్యక్ష పదవి రేసులో తాను ఉన్నట్లు గడ్డం రవికుమార్ మంత్రికి వివరించారు. తాను చాలా కాలంగా కాంగ్రెస్ పార్టీ కోసం విశేష కృషి చేసినట్లు తెలిపారు. మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి హయాం నుంచి కాంగ్రెస్ పార్టీ కి తాను చేసిన సేవలను మంత్రికి వివరించారు. మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు పదవి తనకు ఇస్తే తగిన న్యాయం చేస్తానని వెల్లడించారు. యువతకు ప్రాధాన్యతనిస్తున్న నేపథ్యంలో తనకు అవకాశం కల్పించాలని మంత్రికి గడ్డం రవికుమార్ విన్నవించారు. తనకు అధ్యక్ష పదవి కేటాయించాలని కాంగ్రెస్ పార్టీలోని మంత్రులు,



సీనియర్ కాంగ్రెస్ నాయకులు సిఫార్సు చేసినట్లు ఆయన వెల్లడించారు. తాను మేడ్చల్ మల్కాజ్గిరి అధ్యక్ష పదవిలో ఉన్నట్లు గడ్డం రవికుమార్ ప్రకటించారు.

## తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులుగా మేకల రమేష్ యాదవ్, ప్రధాన కార్యదర్శి కొట్టే దామోదర్




ధర్మసాగర్(నమస్తే హైదరాబాద్): తెలుగుదేశం పార్టీ మండల పార్టీ అధ్యక్ష కార్యదర్శులుగా రెండోసారి ఏకగ్రీవంగా ఎన్నికైన సాయిపేట గ్రామానికి చెందిన మేకల రమేష్ యాదవ్ ధర్మసాగర్ గ్రామానికి చెందిన కొట్టే దామోదర్ వారు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీనీ మరింత బలోపేతం స్థానిక సంస్థల ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ జెండాఎగిరే విధంగా సహకరిస్తామని అదేవిధంగా మా ఎన్నికలకు సహకరించిన స్టేషన్ ఘన్పూర్ నియోజకవర్గం ఇన్చార్జి పుట్ట రజనీకాంత్ గారికి ముంజ వెంకట్రాజ్యం గారికి ధన్యవాదాలు తెలుపుతున్నాం

తెలుగుదేశం పార్టీ పునర్య వస్తీకరణలో ధర్మసాగర్ మండల అధ్యక్షులుగా మేకల రమేష్ యాదవ్ ప్రధాన కార్యదర్శిగా కొట్టే దామోదర్ ఏకగ్రీవంగా రెండోసారి ఎన్నికయ్యారు ఆయన నాయకత్వంలో మండల స్థాయిలో టిడిపికి కొత్త ఉత్సాహాన్ని చేకూరుతుందని పార్టీ నేతలు అభిప్రాయపడ్డారు

ఈ పదవికి నన్ను ఎంపిక చేసిన అలాగే నా ఎన్నికకు సహకరించిన స్టేషన్ ఘన్పూర్ నియోజకవర్గం ఇన్చార్జి పుట్ట రజనీకాంత్ గారికి ముంజ వెంకట్రాజ్యం గౌడ్ గారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను పార్టీ బలోపేతానికి అంకిత భావంతో పనిచేస్తానని తెలిపారు ముఖ్య నాయకులు పాల్గొని నూతన అధ్యక్షులుకు కార్యదర్శులుకు ఇలాగే మండల జిల్లాస్థాయి నాయకులు యువజన విభాగ మహిళ తదితరులు పాల్గొన్నారు.

# హెచ్ బీ కాలనీ కమ్యూనిటీ హాల్ ను హౌసింగ్ బోర్డు డిపార్ట్మెంట్ వేలం ప్రక్రియను నిలుపుదల చేయాలి

### - ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కి వినతి పత్రం అందజేసిన సంక్షేమ సంఘ ప్రతినిధులు




**ఉప్పల్, జూలై 15 ( నమస్తే హైదరాబాద్ ):** మీర్పేట్ హెచ్ బి కాలనీ డివిజన్ హెచ్ బీ కాలనీ మెయిన్ రోడ్ పై ఉన్న కమ్యూనిటీ హాల్ ను హౌసింగ్ బోర్డు డిపార్ట్మెంట్ వారు వేలం వేయుటకు నిర్ణయం తీసుకొని ముందస్తు జాగ్రత్తగా కాలనీల సంక్షేమ సంఘాలకు కెవిఎట్ పిటిషన్ వేసి నోటీసులు ఇవ్వడం జరిగిందని, కమ్యూనిటీ హాల్ వేలం ప్రక్రియని నిలుపుదల చేసి కమ్యూనిటీ హాల్ ని కాపాడవలసిందిగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కి కార్పొరేటర్ జేరిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాసరెడ్డి లతో కలిసి హెచ్ బీ కాలనీ ఫేజ్-1 అండ్ ఫేజ్-2 కాలనీల సంక్షేమ సంఘ ప్రతినిధులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హెచ్ బీ కాలనీ మెయిన్ రోడ్డు పై ఉన్నటువంటి దాదాపుగా 3500 చదరపు గజాలలో హౌసింగ్ బోర్డు కమ్యూనిటీ హాల్ 2016లో ఈ యొక్క జిహెచ్ఎంసి వారు కమ్యూనిటీ హాల్ ని ప్రైవేట్ వ్యక్తులకు నిర్వహణకై హౌసింగ్ బోర్డ్ డిపార్ట్మెంట్ వారు అప్పగించారు. హౌసింగ్ బోర్డ్ డిపార్ట్మెంట్ ఆ కమ్యూనిటీ హాల్ ను అమ్మడానికి నిర్ణయించి ముందు జాగ్రత్తగా మా పై కెవిఎట్ పిటిషన్ ఫైల్ చేసి, స్థానిక కాలనీలా సంక్షేమ సంఘాలకు నోటీసులు ఇవ్వడం జరిగింది. కావున ఎమ్మెల్యే చొరవ తీసుకొని ఈ కమ్యూనిటీ హాల్ వేలం ప్రక్రియని నిలుపుదల చేసి కమ్యూనిటీ హాల్ ని కాపాడవలసిందిగా కాలనీల సంక్షేమ సంఘం ప్రతినిధులు ఎమ్మెల్యే కి కార్పొరేటర్ ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాసరెడ్డి లతో కలిసి తెలపడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సానుకూలంగా స్పందించి రెండు, మూడు రోజుల్లోనే ఎంపీ ఈటెల రాజేందర్ సహకారం తీసుకొని, ఇంఛార్జి మంత్రి శ్రీధర్ బాబు ని కలిసి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. సమస్య పరిష్కారం కోసం తన వంతు పూర్తి సహకారం ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఫేజ్-2 అధ్యక్షులు వెంకటాచారి, ఫేజ్-1అధ్యక్షులు శివరాంప్రసాద్, గోవిందరెడ్డి, శివాజీ, చంద్రమోహన్, ఉల్లెం బాలరాజు, దేవేందర్ కుమార్, భవన్ తదితరులు పాల్గొన్నారు.

## జెర్సీ- డీ మార్ట్ లైన్ రోడ్డు పనులను పరిశీలించిన ఐలా కమిషనర్




**ఉప్పల్, జూలై 15 ( నమస్తే హైదరాబాద్ ):** ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డి ఆదేశాలతో జర్సీ నుండి డీ మార్ట్ లైన్ రోడ్డు పనులను ఐలా కమీషనర్ ప్రభాకర్ మరియు అసోసియేషన్ సభ్యులు పరిశీలించారు.

జెర్సీ నుండి డీమార్ట్ లైన్ వరకు రోడ్డు పనులను సాధ్యమైనంత త్వరగా 20 రోజులలో పూర్తి చేస్తామని ఐలా అధికారులు తెలిపారు. ఉప్పల్ నియోజకవర్గం టిఆర్ఎస్ నాయకులు గంధం నాగేశ్వరరావు ఐలా కమిషనర్ కు వినతి పత్రం అందజేశారు. రోడ్డు అద్వానంగా మారడం వలన ఆ రోడ్డు కుండా వెళ్లే కార్మికులు ప్రజలు కాలనీవాసులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని ఐలా కమిషనర్ కు గంధం నాగేశ్వరరావు వివరించారు. ఈ కార్యక్రమం లో ఉప్పల్ నియొజకవర్గం బిఆర్ఎస్ నాయకులు ,తుడి జాన్, అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.


# రామంతపూర్ భగయత్ కాలనీల అభివృద్ధికి కృషి చేస్తా

### -ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి





**ఉప్పల్, జూలై 15 ( నమస్తే హైదరాబాద్ ):** రామంతాపూర్ బగాయత్ వెంకట సాయి నగర్ కాలనీ సర్వే నెంబర్ 40 ,40/%ూ% బీరప్ప దేవాలయం వెనకాల లైన్ లో మంజురై ప్రారంభోత్సవం జరగాల్సిన బ్రిడ్జ్ స్థలాన్ని మంగళవారం కాలనీవాసులతో కలిసి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పరిశీలించారు. ఈ మేరకు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ బాక్స్ కల్వర్టు పనులను వచ్చేవారంలో ప్రారంభిస్తానని వాటితోపాటు కాలనీలో డ్రైనేజీ లైన్లు సీసీ రోడ్లు మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గంధం నాగేశ్వరరావు, బోసానీ పవన్ కుమార్ ,సర్వే సత్తయ్య యాదవ్, రమేష్ గౌడ్ , ఎ .విజయేందర్ రెడ్డి, శంకర్, రమేష్ యాదవ్, హుస్సేన్, శివ యాదవ్, ఐలేష్ యాదవ్, గోపాల్,అశోక్, గోవింద్, శీను, పరశురాం, కీర్తి తదితరులు పాల్గొన్నారు

## శ్రీ మైసమ్మ తల్లి దేవస్థానం మూడో వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొన్న కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకటరావు




**ఉప్పల్, జూలై 15 ( నమస్తే హైదరాబాద్ ):** సాయి కృష్ణ నగర్ లో నాయి బ్రాహ్మణ సేవ సంఘం ఆధ్వర్యంలో శ్రీ శ్రీ శ్రీ మైసమ్మ తల్లి దేవ స్థానం మూడవ వార్షికోత్సవం సందర్భంగా జరిగిన హెూమం పూజా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రామంతపూర్ 9 వ డివిజన్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకటరావు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ప్రతినిధులు కార్పొరేటర్ను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సర్వే సత్తయ్య యాదవ్, పడిగం నాగేష్, జక్క పర్వతాలు, దేవస్థానం అధ్యక్షులు ఎం. బాలయ్య, జనరల్ సెక్రటరీ ఎస్ ప్రభు లింగం, కోశాధికారి ఆర్ రమేష్, మరియు కమిటీ మెంబర్స్ శ్రీకాంత్, కె శ్రీనివాస్, ఎన్ రాములు, కె సత్తయ్య, ఆంజనేయులు, ఎస్ లింగం, ఏ రాజు, విటల్, మారుతి, నరసింహ, మురళి తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సొంత నిధులతో పెద్దవడుగూరు - యాడికి ప్రధాన కాలువ పనులు ప్రారంభం

**నమస్తే హైదరాబాద్ :** తాడిపత్రి శాసనసభ్యులు జెసి అస్మిత్ రెడ్డి తన సొంత నిధులతో పెద్ద వడుగూరు ప్రధాన కాలువ నుండి యాడికి బ్రాంచి కెనాల్ వరకు పూడిక తీత, ముళ్లపొదల తొలిగింపు పనులను ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మంగళవారం పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా వచ్చే నీటి కేటాయింపులు సమయానికి పనులను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ పూడిక తీత ద్వారా పెద్ద వడుగూరు కాలువ నుండి క్రిష్టిపాడు హెడ్ రెగ్యులేటర్, రాయలచెరువు చెరువు, యాడికి మండలంలోని వ్యవసాయ ఆధారిత భూగర్భ జలాలు పెరుగుతాయి. ఈ పనులను జెసి అస్మిత్ రెడ్డి సొంత నిధులతో వచ్చే నీటి కేటాయింపుల సమయానికి పనులు పూర్తి చేయాలని సంకల్పంతో ముందుగానే పనులను మొదలు పెట్టారు. ఈ ఏడాది కాలువకు వచ్చే నీటితో తమ బోర్లలో నేటి శాతం పెరిగి పంటలు సమృద్ధిగా పండుతాయి అని రైతులు ఆనందం వ్యక్తం చేశారు.. ఈ కార్యక్రమంలోచిన్నవడుగూరు దివాకర్ రెడ్డి,అవులంపల్లి కేశవరెడ్డి, బాలిరెడ్డి, ఏల్పూల గంగరాజు, హరినాథ్ రెడ్డి, నాగేష్ రెడ్డి, దిమ్మగుడి రాజారెడ్డి, హరికటిక హరికృష్ణరావు, లక్ష్మీనారాయణ,తిలక్, మేడంమాకులపల్లి వెంకట్రామిరెడ్డి, నాగరాజు, చిరంజీవి, టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పోలేరమ్మ అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి



**నమస్తే హైదరాబాద్ :** పట్టణం లోని 1వ వార్డు అడవిరాజు పాలెంలో జరిగిన పోలేరమ్మ తల్లి గ్రామ పొంగళ్ల మహెూత్సవ కార్యక్రమానికి కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి అమ్మవారిని దర్శించుకున్నారు. పూజా కార్యక్రమంలో పాల్గొని అమ్మవారి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. కావలి నియోజకవర్గ ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని అమ్మవారిని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ కావలి పట్టణ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్ బాబు, స్థానిక నాయకులు కొండా వెంకట్రావు, వెంకటేశ్వర్లు, జీవ, తదితరులు పాల్గొన్నారు.

# జగన్మోహన్ రెడ్డి అండ భూములను కాపాడుకుంటాం...



**నమస్తే హైదరాబాద్ :** సస్యశ్యామల సాగు భూములు, రైతు కూలీలకు వ్యవసాయ పనులు, మత్స్యకార కుటుంబాలకు మత్స్యసంపద స్థిరమైన జీవనోపాధితో కలకలలాడుతూ పాడిపంటలతో నిత్యం తులతూగే కరేడు ప్రాంత భూములను వదులుకొని పోవడం అంటే మా ప్రాణాలను వదిలివేయటమేనని కరేడు ప్రాంత రైతులు ఈరోజు తాడేపల్లిలో మాజీ ముఖ్యమంత్రివ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్ రెడ్డిని కలిసి వినతి పత్రం ఇచ్చి ఆవేదన వెల్లబుచ్చారు. సమంజసమైన కరేడు ప్రాంత రైతులకు పూర్తి సంఘీభావాన్ని ప్రకటించి రైతులు పక్షాన నిలబడాలని జగన్మోహన్ రెడ్డిని వినతి పత్రము ద్వారా కోరారు. రెండుకారుల పంటతో కరేడు చుట్టుపక్కల ప్రాంతాల భూముల్లో వేరుశనగ అన్ని రకాల కూరగాయలు జామాయిలునారు, సవకనారు, మామిడి, కొబ్బరి,జామ తోటలు, సముద్రం మీద ఆధారపడి బతికే మత్స్యకార కుటుంబాలు, వ్యవసాయ కూలీ పనుల మీద ఆధారపడి బతికే వేలాదిమంది శ్రమజీవులు  కరువు అంటూ ఎరగకుండా బతుకుతున్న పచ్చని జీవితాల్లో పారిశ్రామిక విధానం పేరు తో మా జీవితాల్లో మంటలు రేపుతున్నారని మాకు ఆ అభివృద్ధి వద్దు ఆ పారిశ్రామిక ఫ్యాక్టరీలు వద్దని మా భూములే మాకు ముద్దని కరేడు రైతులు చెప్పారు. సావధానంగా రైతులు బాధను విన్న మాజీ ముఖ్యమంత్రి వర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి మాట్లాడుతూ మన రైతులకు సంపూర్ణ మద్దతు తెలియ జేస్తున్నాను. మీ భూములు పై మీకే పూర్తి హక్కు ఉంటుందని ప్రజాభిప్రాయానికి, రైతుల అభిప్రాయానికి భిన్నంగా భూములు సేకరించడం సరైనది కాదని  అన్నారు. ఇండో సోల్ ప్రాజెక్టుకు నా ప్రభుత్వం చేవూరు ప్రాంతంలో భూములు కేటాయించిందని పని కూడా మొదలుపెట్టారు దానిని కాదని కరేడు ప్రాంతంలో భూములు ఇవ్వడం కూటమి ప్రభుత్వం దురుద్దేశం బయటపెడుతుందని అన్నారు. బిపిసిఎల్ ప్రాజెక్టుకు భూములు కావాల్సి ఉంటే ప్రభుత్వ భూములను కేటాయించాలని సూచించారు.ప్రకాశం, నెల్లూరు జిల్లాల ప్రజా ప్రతినిధులు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మీకు పూర్తిగా అండగా ఉంటారని భూములు పోతాయని ఆవేదన చెందుతున్న రైతులకు మనోధైర్యం చెప్పారు. అవసరమైతే గ్రామాన్ని సందర్శించి మన రైతులందరికి అండగా ఉంటానని భరోసా ఇచ్చి రైతులు ఐక్యంగా ఉండాలని తెలిపారు.  మాజీ శాసనసభ్యులు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బుర్రా మధుసూదన్ యాదవ్ మాట్లాడుతూ కరేడు గ్రామపంచాయతీలో ఒక్క ఎకరా భూమి తీసుకున్న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఒప్పుకోదని పచ్చని పొలాలను చంద్రబాబు నాయుడు బలవంతంగా లాక్కుంటున్నాడని దీనిని మేము తీవ్రంగా వ్యతిరేకిస్తూ కరేడు ఉద్యమాన్ని బలపరుస్తున్నామని అన్నారు.  వైయస్ జగన్ ను కలిసిన వారిలోఎమ్మెల్సీ తూమాటి మాధవరావు,కరేడు గ్రామ వైఎస్ఆర్ పార్టీ అధ్యక్షులు సీతారెడ్డి, రైతు నాయకులు మిరియం శ్రీనివాసులు, రైతు ప్రతినిధులు దగ్గుమాటి సుబ్బరామిరెడ్డి, కొక్కిలగడ్డ కృష్ణారావు,తెడ్డు శ్రీనివాసుల రెడ్డి,సవరం పెద్ద వెంకట్రావు,పీతా రమణయ్య,నల్లప రెడ్డి సుధాకర్ రెడ్డి, కేశవరపు జాలి రెడ్డి,పోకూరి వినయ్, పీతా రామకృష్ణ,బొమ్మిరెడ్డి శరభా రెడ్డి,వీరేపల్లి పదారెడ్డి, జడ్పిటిసి ప్రతినిధి శ్రీనివాసమూర్తి, డోలా సురేందర్ రెడ్డి తదితరులు  పాల్గొన్నారు.

# స్వర్ణాంధ్ర 2047 లక్ష్యంగా ముందుకు సాగుదాం! ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు






**నమస్తే హైదరాబాద్ :** స్వర్ణాంధ్ర విజన్ 2047 లక్ష్యంగా  అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని ఏం ఎల్ ఏ ఇంటూరి నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. సబ్ కలెక్టర్ కార్యాలయంలో జరిగిన "విజన్ 2047" కార్యక్రమంలో  ముఖ్య అతిథిగా ఆయన,  సబ్ కలెక్టర్ తిరుమణి  శ్రీపూజ మంగళవారం హాజరయ్యారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 2047 నాటికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని దేశంలో నెంబర్ వన్ రాష్ట్రంగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో సీఎం నారా చంద్రబాబునాయుడు "స్వర్ణాంధ్ర 2047" ప్రణాళికను ముందుకు తీసుకెళ్తున్నారని చెప్పారు. నియోజకవర్గం అభివృద్ధి కోసం తీసుకోవాల్సిన కీలక నిర్ణయాలు:

ప్రతి గ్రామానికి తాగునీరు,.ప్రతి ఇంటికి ఇంటర్నెట్ కనెక్షన్,యువతకు ఉపాధి అవకాశాలు,పాఠశాలల్లో డిజిటల్ తరగతులు, టాబ్‌లు, క్రీడా పరికరాలు,గ్రామీణ ప్రాంతాలలో టెలీ మెడిసిన్‌తో కూడిన హాస్పిటల్స్,ప్రతి నియోజకవర్గంలో స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్లు, ఉద్యోగ మేళాలు,సిసి రోడ్లు, వంతెనల ద్వారా మెరుగైన ప్రాధమిక సదుపాయాలు, రైతులకు పలు సబ్సిడీ పథకాలు, తదితరప్రధాన లక్ష్యాలను సాధించేందుకు అన్ని శాఖల  అధికారులు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. మనందరం కలిసికట్టుగా కృషి చేస్తే, 2047 నాటికి మన రాష్ట్రాన్ని దేశానికి మోడల్‌గా తీర్చిదిద్దుకోవచ్చని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

# బిసి ప్రజా ప్రతినిధులు ఫోరం ఆధ్వర్యంలో చేపట్టిన ధర్నా కార్యక్రమంలో పాల్గొన్న చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్





**ఉప్పల్, జూలై 15 ( నమస్తే హైదరాబాద్ ):** బీసి ప్రజా ప్రతినిధుల ఫోరమ్ (బీసీపీఫ్) ఆధ్వర్యంలో స్థానిక సంస్థల ఎన్నికలలో చట్టబద్ధంగా 42% బీసీ రిజర్వేషన్లు కేటాయించిన తర్వాతనే ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేస్తూ ఇందిరా పార్క్ వద్ద మంగళవారం నిర్వహించిన బిసి నాయకుల మహాధర్నా కార్యక్రమంలో  చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్, జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మాజీ సభ్యురాలు బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ చిల్కానగర్ డివిజన్ బీసీ నాయకుల తో కలిసి పాల్గొన్నారు. అనంతరం కార్పొరేటర్ గీతా ప్రవీణ్ మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం అబద్ధపు హామీలతో గద్దెనెక్కినదని బీసీలకు కామారెడ్డి డిక్లరేషన్ లో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని , 42 % బీసీలకు రిజర్వేషన్లు కేటాయించిన తర్వాతనే ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. లేని పక్షాన రాష్ట్రంలో ఉన్న బీసీలంతా ఏకమై కాంగ్రెస్ ప్రభుత్వం ఏ ఎన్నికలలో పోటీ చేసిన బీసీల బలమేంటో కాంగ్రెస్ పార్టీని చిత్తు గా ఓడించి బీసీల ఐక్యత చాటుదామని  తెలిపారు.

కార్యక్రమంలో చిల్కానగర్ డివిజన్ సీనియర్ నాయకులు కోకొండ జగన్ ముదిరాజ్, బాలకృష్ణ గౌడ్, ముద్దం శ్రీనివాస్ యాదవ్, రామాంజనేయులు, శ్యామ్, యాదగిరి, పోచయ్య, జిల్లల ప్రవీణ్, నర్సింగ్ నేత, మార్క శ్రీనివాస్, సాయిబాబా గౌడ్, తిరుపతి యాదవ్,  పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# చర్లపల్లి అభివృద్ధికి నిధుల వరద..!

**–పలు అభివృద్ధి పనులకు రూ.4.21 కోట్ల నిధులు మంజూరు**

**–ప్రత్యేక కృషి చేసిన పరమేశ్వర్‌రెడ్డి, బొంతు శ్రీదేవి**



**ఉప్పల్, జూలై 15 ( నమస్తే హైదరాబాద్):** కాప్రా సర్కిల్‌లోని చర్లపల్లి డివిజన్‌కు భారీగా నిధులు మంజూరయ్యాయి. డివిజన్‌లోని వివిధ కాలనీలలో పలు అభివృద్ధి పనులకు ఏకకాలంలో రూ.4.21 కోట్ల నిధులను సీఎం రేవంత్ రెడ్డి  దృష్టికి తీసుకెళ్లి, ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జ్ మందముల పరమేశ్వర్‌రెడ్డి  మంజూరు చేయించారు.చర్లపల్లి డివిజన్‌లోని చిన్నచర్లపల్లిలో సీసీ రోడ్డు నిర్మాణానికి రూ.1.30 కోట్లు,చర్లపల్లి డివిజన్‌లోని మీనాక్షీనగర్, ఆఫీసర్స్ కాలనీ, నాగార్జుననగర్‌లో సీసీ రోడ్డు నిర్మాణానికి రూ.1.51కోట్లు,చర్లపల్లి డివిజన్‌లోని ఈసీనగర్, బీఎన్‌రెడ్డినగర్‌లలో సీసీ రోడ్డు నిర్మాణానికి రూ.1.46 కోట్లు,

– సీఎం రేవంతన్న ప్రత్యేక చొరవతోనే నిధుల విడుదల :పరమేశ్వర్‌రెడ్డి

ఉప్పల్ నియోజకవర్గంలో  చేపట్టిన ప్రతి అభివృద్ధి పని, దానికి అయ్యే నిధుల విడుదల చేసిన ఘనత  సీఎం రేవంత్ రెడ్డి కే దక్కుతుందని  ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి  ప్రత్యేక చొరవతోనే నియోజకవర్గంలో అభివృద్ధి, సంక్షేమం వేగంగా జరుగుతుందన్నారు.చర్లపల్లి డివిజన్ కు అభివృద్ధి పనులకు మంజూరు అయిన  నిధుల ప్రొసిడింగ్ పత్రాలను పరమేశ్వర్ రెడ్డి, కార్పొరేటర్ బొంతు శ్రీదేవితో కలిసి కాలనీ వాసులకు అంద చేశారు.కార్యక్రమంలో కాప్రా కార్పొరేటర్ స్వర్ణరాజ్ శివమణి,కాంగ్రెస్ నాయకులు మీనాక్షి నగర్ కాలనీ,నాగార్జున నగర్,చిన్న చెర్లపల్లి,పెద్ద చెర్లపల్లి,ఆఫీసర్స్ కాలనీ,బిన్ రెడ్డి కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# మల్లాపూర్ లో ఈ నెల 19వ తేదీన బీఆర్ఎస్వీ కార్యకర్తలకు శిక్షణా తరగతులు



## – ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్

**ఉప్పల్, జూలై 15 ( నమస్తే హైదరాబాద్ ):** కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న విషప్రచారాలను తిప్పికొట్టేందుకు అవసరమైన విషయాలను బీఆర్ఎస్ విద్యార్థి విభాగానికి  కేటీఆర్, హరీష్ రావు లు తెలియజేయనున్నారు.ఈ నెల 19వ తేదీన ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని మల్లాపూర్ డివిజన్ లోని వి ఎన్ ఆర్  గార్డెన్ లో ఫంక్షన్ హాల్లో కేటీఆర్, హరీష్ రావు అధ్యక్షతన  శిక్షణ కార్యక్రమం జరగనుంది. మంగళవారం ఏర్పాట్లను పరిశీలించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి,మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ , బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సోమ శేఖర్ రెడ్డి ,మాజీ కార్పొరేషన్ చైర్మన్ రాకేష్ , వి ఆర్ ఎస్ వి  రాష్ట్ర అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ యాదవ్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు తుంగ బాలు, బి ఆర్ ఎస్  పార్టీ నాయకులు తదితరులు పరిశీలించి అవసరమైన ఏర్పాట్లకు సూచనలు  ఇచ్చారు.

# కాంగ్రెస్ ప్రజాస్వామ్య సెక్యులర్ పార్టీ మైనార్టీల అభివృద్ధికి కాంగ్రెస్ పెద్దపీట



**ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్**

**గ్రంథాలయ సంస్థ చైర్మన్ హఫీజ్ ఖాన్ కు ఘనంగా సన్మానం**

**నమస్తే హైదరాబాద్ :** నల్గొండ కాంగ్రెస్ ప్రజాస్వామ్య సెక్యులర్ పార్టీ అని ఎమ్మెల్సీ, డిసిసి అధ్యక్షుడు కేతావత్ శంకర్ నాయక్ అన్నారు మంగళవారం నల్గొండలోని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి  క్యాంపు కార్యాలయంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, మాజీ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్ తో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అన్ని వర్గాల సంక్షేమం కోసం పనిచేస్తుందని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా అభివృద్ధి చేస్తూ ముందుకు పోతున్నామని తెలిపారు. బిజెపి మతతత్వ పార్టీ అని మైనార్టీలపై దాడులు చేస్తూ ఓటు బ్యాంకు రాజకీయాలకు పాల్పడుతుందని విమర్శించారు. మతాల పేరుతో కులాల పేరుతో రెచ్చగొడుతుందని ఆరోపించారు.గత పది సంవత్సరాలుగా  అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీ పేద ప్రజలకు చేసింది ఏమీ లేదని, ప్రజలు ఎవరు ఆ పార్టీని నమ్మడం లేదని ఎద్దేవ చేశారు. నల్లగొండ పట్టణంలోని దర్గా ఘాట్ రోడ్డుపై రాజకీయాలు చేయవద్దని సూచించారు. మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి  నల్గొండ పట్టణాన్ని పర్యాటకంగా మరింత అభివృద్ధి చేయడం కోసం ఘాట్ రోడ్డుకు నిధులు మంజూరు చేయించాడని పేర్కొన్నారు. దీనిపై ఇతర పార్టీలు రాజకీయం చేయడం సరైన విధానం కాదన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం మైనార్టీల అభివృద్ధికి పెద్దపీట వేయడమే కాకుండా రాజకీయంగా తగిన ప్రాధాన్యత కల్పించడం జరుగుతుందని స్పష్టం చేశారు.అందులో భాగంగానే సీనియర్ కాంగ్రెస్ నేత అయిన డాక్టర్ హఫీజ్ ఖాన్ కు జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ గా అవకాశం కల్పించడం జరిగిందన్నారు.పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల  మోహన్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి లు మాట్లాడుతూ గత 25 సంవత్సరాలుగా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి నల్గొండ పట్టణంతో పాటు నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్నాడని పేర్కొన్నారు. గతంలో హైదరాబాదులో మత కల్లోహాలు జరిగితే నల్గొండలో కూడా జరిగేవి అని అన్నారు. కోమటిరెడ్డి  మంత్రిగా అయిన తర్వాత నల్లగొండలో ప్రశాంత వాతావరణం నెలకొందని పేర్కొన్నారు. అన్ని వర్గాల ప్రజలు శాంతితంగా ఉంటున్నారని తెలిపారు. ఈమధ్య కొంతమంది మతం, కులం పేరుతో ప్రజల మధ్య గొడవలు పెట్టడానికి ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు.ఏ సమస్య ఉన్న సామరస్యంగా పరిష్కరించుకొని ముందుకు పోవాలని అన్నారు. ఇప్పటికైనా ఘాట్ రోడ్డుపై అనవసర రాజకీయాలు చేయడం మానుకోవాలని సూచించారు.కాంగ్రెస్ పార్టీ సెక్యులర్ భావాలు కలిగిన పార్టీ అని, అందుకే ముస్లిం మైనార్టీలంతా మొదటి నుంచి కాంగ్రెస్ పార్టీకి అండగా ఉంటున్నారని తెలిపారువిలేకరుల సమావేశం అనంతరం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గా నూతనంగా నియమితులైన డాక్టర్ ఎంఏ హఫీజ్ ఖాన్ ను శాలువా పూలమాలలతో ఘనంగా సన్మానించారు

## పోలేరమ్మ తల్లి పొంగళ్ళ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి



**నమస్తే హైదరాబాద్ :** మండలంలోని గౌరవరం గ్రామంలో జరిగిన పోలేరమ్మ తల్లి గ్రామ పొంగళ్ల కార్యక్రమానికి కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి మంగళవారం హాజరయ్యారు. గ్రామస్తుల ఆహ్వానం మేరకు పలువురు ఇళ్లకు వెళ్లి మాటామంతి కలిపారు. దాదాపు డెబ్బై ఏళ్ల క్రితం తిరునాళ్ళు జరిగాయని, పోలేరమ్మ తల్లి ఆశీస్సులతో మరలా ఇప్పుడు జరుగుతున్నాయని తెలిపారు. పోలేరమ్మ తల్లి తిరునాళ్ళను ప్రతి సంవత్సరం పండుగ వాతావరణలో ప్రశాంతంగా చేసుకుంటూ అమ్మ ఆశీస్సులు పొందుతూ సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## కలెక్టర్ ఉత్తర్వులు పాటించని విచారణ కమిటీ





**నమస్తే హైదరాబాద్ :** బాపట్ల: ఈపురుపాలెం స్ట్రైట్ కట్ సముద్ర ముఖద్వారం విధ్వంసం పై నెల రోజులలో విచారణ జరిపి నివేదిక సమర్పించాలని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి జారీ చేసిన ఆదేశాలను అమలు చేయడంలో విచారణ కమిటీ వైఫల్యం పై స్థానిక మత్స్యకారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. 144 సెక్షన్ అమలులో ఉన్నప్పటికీ రెవిన్యూ పోలీస్ అధికారుల సహకారంతో పోస్టల్ రెగ్యులేషన్ జోన్ నిబంధనలను ఉల్లంఘించి సముద్ర అలల రేఖకు (హైటైడ్ లైన్) 200 మీటర్ల పరిధిలోని వివాదాస్పద భూమి నో డెవలప్మెంట్ జోన్ లో గతంలో ప్రారంభించిన రోడ్డు నిర్మాణం పనులు యధావిధిగా కొనసాగిస్తున్న బుర్ల వెంకటరావుకు రెవెన్యూ, పోలీసు అధికారులు సహకరించడం వల్ల సముద్రంలోనికి రోడ్డు నిర్మాణం పూర్తి చేసినట్లు మత్స్యకారుల ఆరోపిస్తున్నారు. మంగళవారం ఉదయం విచారణ కమిటీ ఆధ్వర్యంలో ఇరిగేషన్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్, రెవిన్యూ, సర్వే ఆఫ్ ల్యాండ్ రికార్డ్స్, ఫిషరీస్, పంచాయతీరాజ్ శాఖల అధికారుల సమక్షంలో సముద్ర అలల రేఖ నుండి 200 మీటర్లు కొలతలు నిర్వహించ పాలసీ ఉన్నప్పటికీ అధికారుల సమన్వయ లోపం నిర్లక్ష్యం కారణంగా బుధవారానికి వాయిదా వేయడంతో వివిధ మత్స్యకార గ్రామాల పెద్దలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. బుర్ల వెంకట్రావు అక్రమంగా నిర్మించిన రిసార్ట్స్ భవనాలకు రక్షణ కల్పించడమే తమ విధిగా ప్రభుత్వ యంత్రాంగం పనిచేస్తుందని మత్స్యకార యువకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్ విచారణ కమిటీని నియమించి 20 రోజులు గడిచిన ఈరోజు వరకు ఎటువంటి పురోగతి లేదని మత్స్యకార గ్రామాల పెద్దలు ఆరోపిస్తున్నారు. సముద్ర ముఖద్వారం ఎల్ ఆకారపు పూర్వ కాలువను పునరుద్ధరిస్తామన్న అధికారులు కాలయాపన చేస్తూ రిసార్ట్స్ యాజమాన్యానికి సహకరిస్తున్నారని అనుమానాలను వారు వ్యక్తం చేస్తున్నారు.విచారణ కమిటీ రాక కోసం ఉదయం నుండి మధ్యాహ్నం వరకు ఎదురుచూసిన స్థానిక మత్స్యకారులు అధికారులు అందుబాటులో లేరనే విషయం తెలియడంతో అసహనంతో వెనుతిరిగారు. ఈ కార్యక్రమంలో మత్స్యకార గ్రామాల పెద్దలు ఎర్రి పిల్లి రమణ, చొక్కా రాంబాబు, కనకరాజు, సున్నపు పోలయ్య, ప్రజా సంఘాల నాయకులు శీలం రవికుమార్, ఊటుకూరు వెంకటేశ్వర్లు, అచ్యుతుని బాబురావు, మత్స్యకార యువకులు పాల్గొన్నారు.

## దుర్గి మండలంలోని పోలింగ్ స్టేషన్లను పరిశీలించిన తహసిల్దార్



**నమస్తే హైదరాబాద్ :** పల్నాడు జిల్లా,దుర్గి మండలంలోని తహశీల్దార్ మంగళవారం అన్ని పోలింగ్ స్టేషన్ సంబంధించి వాటి యొక్క పరిస్థితినంత చెక్ చేసి ముటుకూరు గ్రామంలో యంపీపి స్కూల్ నందు డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశిలించి మధ్యాహ్న భోజనాన్ని రుచి చూసి పథకంలో ఆహారాన్ని వారికి తగు సూచనలు సలహాలు ఇచ్చారు. ప్రభుత్వం విద్యాసంస్థల్లో తీసుకొచ్చిన మార్పులను, విద్యార్థులకు, ఉపాధ్యాయులకు, వివరించారు. భవిష్యత్తులో కూడా విద్యారంగం అభివృద్ధికి ప్రభుత్వం పూర్తి సహకారం ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో మండల తహసిల్దారు కిరణ్ కుమార్, ముటుకూరు వీఆర్వో గోపాల్ రెడ్డి,జూనియర్ అసిస్టెంట్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## 75 తాళ్లూరు హై స్కూల్ ను సందర్శించిన రాష్ట్ర పరిశీలకులు





**నమస్తే హైదరాబాద్ :** పల్నాడు జిల్లా పెదకూరపాడులో మండలం 75త్యాళ్ళూరు పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సీమ్యాట్ లెక్చరర్ మరియు రాష్ట్ర పరిశీలకులు అయిన పి.రమేష్ కుమార్ మంగళవారం సందర్శించారు. అటల్ ల్యాబ్,వోకేషనల్ ల్యాబ్, పీఎం శ్రీ లో జరుగుతున్న లైబ్రరీ వర్క్,రాంప్ రైలింగ్,కిచెన్ గార్డెన్, రెయిన్ వాటర్ హార్వెస్టింగ్,ప్లే ఫీల్డ్ మొదలైన పనులను,స్కూల్ క్వాలిటీ ఎసెస్మెంట్ ఫ్రేమ్ వర్క్, ఎండి.ఎం ను,ఇతర అంశాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తపరిచి పనులను త్వరగా పూర్తి చేయాలని సూచించారు. తర్వాత విద్యార్థులతో అనేక అంశాలను సంభాషించారు. ప్రభుత్వం కల్పిస్తున్న అన్ని సదుపాయాలను వినియోగించుకొని పాఠశాలను అన్ని రంగాలలో అభివృద్ధి చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు.ఈ కార్యక్రమంలో హెచ్.ఎం ఎ.శ్రీనివాస రెడ్డి, ఉపాధ్యాయులు,ఎ.ఇ శ్రీనివాస రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రైతులతో సమీక్ష సమావేశం నిర్వహించిన అధికారులు



**నమస్తే హైదరాబాద్ :** ఫారెస్ట్ డిపార్ట్మెంట్ ,రెవిన్యూ డిపార్ట్మెంట్ ,పోలీస్ శాఖ మరియు సంబంధిత అచ్చంపేట మండల పరిధిలోని గ్రామాలలో ఫారెస్ట్ భూములు సాగు చేయుచున్న రైతులతో సమీక్షా సమావేశం ఏర్పాటు మంగళవారం అచ్చంపేట లో ఏర్పాటు చేశారు అధికారులు ఈ సమావేశంలో తహసిల్దార్ అచ్చంపేట ,ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ ,పోలీస్ శాఖ ,డిప్యూటీ తాసిల్దార్ ,మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్, సంబంధిత గ్రామాల రెవెన్యూ అధికారులు మరియు రైతులు పాల్గొన్నారు.

## ఉజ్వల భవితకు భవిత టాలెంట్ అకాడమీ

### విద్యార్థులు భవిష్యత్తు లక్ష్యాన్ని సాధించే విధంగా ఉండాలి



**నమస్తే హైదరాబాద్ :** హుజూర్ నగర్ పట్టణంలోని భవిత టాలెంట్ అకాడమీ పాఠశాల లో చదువుతున్న విద్యార్థి లక్ష్మిశెట్టి ఇషిత నవోదయ సీటు సాధించింది. మొట్ట మొదటి సారి హుజూర్ నగర్ పట్టణంలో జవహార్ నవోదయ పాఠశాలలో ఇషిత సీటు సాధించిండం పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయులు చీకూరి రాజేష్ హర్షం వ్యక్తం చేసి మాట్లాడుతూ కృషి పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చని తెలిపారు. ఇషిత ను సహచర విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు న ా ం నీ త ా , ఎ.ా తి వ ా , వెంకటరమణ,నహీదా,సైదయ్య,అనూష, శిరీష,విజయలక్ష్మి,రాజేశ్వరి విద్యార్థిని విద్యార్థులు తల్లితండ్రులు పాల్గొన్నారు.

## శ్రీవారి భక్తులకు గుడ్ న్యూస్..

అక్టోబర్ నెలకు సంబంధించి శ్రీవారి దర్శనం టికెట్ల కోటా వివరాలను టీటీడీ ప్రకటించింది. వివిధ దర్శనాల, గదుల కోటా వివరాలపై స్పష్టత ఇచ్చింది. తిరుమల శ్రీవారి ఆర్జిత సేవా టికెట్లకు సంబంధించిన అక్టోబర్ నెల కోటాను జూలై 19న ఉదయం 10 గంటలకు టీటీడీ ఆన్‌లైన్‌లో విడుదల చేయనుంది. ఈ సేవా టికెట్ల ఎలక్ట్రానిక్ డిప్ కోసం జూలై 21 ఉదయం 10 గంటల వరకు ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవచ్చని టీటీడీ పేర్కొంది. ఈ టికెట్లు పొందిన వారు జూలై 21 నుండి 23 వరకు మధ్యాహ్నం 12 గంటల లోపు సొమ్ము చెల్లించిన వారికి లక్కీడిప్‌లో టికెట్లు మంజూరవుతాయని స్పష్టం చేసింది.

22న ఆర్జిత సేవా టికెట్ల విడుదల

కల్యాణోత్సవం, ఊంజల్ సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకార సేవ, వార్షిక పుష్పయాగం టికెట్లను జూలై 22న ఉదయం 10 గంటలకు టీటీడీ విడుదల చేయనుంది. వర్చువల్ సేవలు, వాటి దర్శన స్లాట్లకు సంబంధించిన కోటాను జూలై 22న మధ్యాహ్నం 3 గంటలకు టీటీడీ ఆన్‌లైన్‌లో విడుదల చేయనున్నట్లు ప్రకటించింది. 23న అంగప్రదక్షిణం టోకెన్లను జారీ

అంగప్రదక్షిణం టోకెన్ల కోటాను జూలై 23న ఉదయం 10 గంటలకు టీటీడీ ఆన్‌లైన్‌లో విడుదల చేయనున్నట్లు ప్రకటనలో పేర్కొంది. అదేవిదంగా శ్రీవాణి టికెట్ల ఆన్ లైన్ కోటా విడుదల చేసే తేదీలపై కూడా టీటీడీ స్పష్టత ఇచ్చింది. శ్రీవాణి ట్రస్టు టికెట్ల ఆన్ లైన్ కోటాను జూలై 23 ఉదయం 11 గంటలకు టీటీడీ విడుదల చేయనుంది. ఇక వయోవృద్ధులు, దివ్యాంగులు, దీర్ఘకాలిక వ్యాధులున్నవారు తిరుమల శ్రీవారిని దర్శించుకునేందుకు వీలుగా ఉచిత ప్రత్యేక దర్శనం టోకెన్ల కోటాను జూలై 23న మధ్యాహ్నం 3 గంటలకు టీటీడీ ఆన్‌లైన్‌లో విడుదల చేయనుంది.

## పోలేపల్లి గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం.

**నమస్తే హైదరాబాద్ :** పల్నాడు జిల్లా,దుర్గి మండలం,పోలేపల్లి గ్రామంలో మండల వ్యవసాయ అధికారి వై. అమీర్ రెడ్డి ప్రత్తి పంటను పరిశీలిచి ప్రత్తి పంట పై పచ్చ దోమ ఆశించి పచ్చ దోమ నివారణకు ఎకరాకు ఎసిఫేట్ 75% 250 గ్రాములు లేదా లాంబడా సైలో త్రిన్ 1.5 %ఎశ్రీ%/లీటర్ నీటికి లేదా ఇమిడాక్లోపిడ్ 17.8% %బూా% 100 గ్రాములు, తియామీతొక్సం 25% %ఔ+% 80 గ్రాములు పిచికారీ చేయండి.ప్రత్తి పంట వర్షా భావ పరిస్థితుల నుడి కాపాడుకొనుటకు మైక్రో న్యూటీరింట్స్ 19:19:19 లను ఎకరకు 1కేజీ, లేదా నానో యూరియా. 0.5 గ్రాములు 1 లీటర్ నీటికి కలిపి పిచికారీ చేయాలి. ఈ కార్యక్రమనికీ మండల వ్యవసాయ అధికారి వై.అమిర్ రెడ్డి , గ్రామ %వీూజుూ ాఖ%.సుభాని మరియు గ్రామ రైతు సోదరులు పాల్గొన్నారు.

## జెర్రిపోతుల గూడెం ప్రాథమిక పాఠశాలలో మౌలానా మైబూబి చారిటబుల్ ట్రస్ట్ ఆయేషా ఫౌండేషన్ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం



**నమస్తే హైదరాబాద్ :** సూర్యాపేట జిల్లా చిలుకూరు మండలం జెర్రిపోతుల గూడెం గ్రామం లోని ప్రాథమిక పాఠశాల లో ఆయేషా ఫౌండేషన్,మౌలానా మైబూబీ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో బేతవోలు ఎస్బిఐ బ్యాంక్ మేనేజర్ లాల్ సింగ్ చేతుల మీదుగా మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటి సంరక్షణ చూసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమం నిర్వహించిన ఫౌండేషన్,ట్రస్ట్ సభ్యులను ప్రశంసించారు. అదేవిధంగా మౌలానా మహబూబి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ మధున బేగం మాట్లాడుతూ ప్రాథమిక పాఠశాలలో మొక్కలు నాటడం చాలా సంతోషకరమని వాటిని రోజు నీళ్లు పోసి సంరక్షించుకోవాల్సిన బాధ్యత మన అందరిదీ అన్నారు. అలాగే ప్రతి విద్యార్థి తమ పుట్టినరోజు సందర్భంగా ఒక మొక్కను నాటినట్లయితే స్కూల్ తో పాటు గ్రామం కూడా పచ్చదనంతో ఉంటుందన్నారు. ఫౌండేషన్ తరపున మూడు వందల మొక్కలను వివిధ ప్రాంతాల్లో నాటామని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగేశ్వరరావు పాఠశాల అభివృద్ధిలో ఫౌండేషన్,ట్రస్ట్ సభ్యుల సహాయ సహకారాలు భవిష్యత్తులో ఇలాగే ఉండాలన్నారు. తధానంతరం పాఠశాల ఉపాధ్యాయులతో కలిసి ఆయేషా ఫౌండేషన్ చైర్మన్ ఇమ్రాన్ అదేవిధంగా మౌలానా మైబూబి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ మధున బేగం దంపతులను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈకార్యక్రమంలో పాల్గొన్న గ్రామ కార్యదర్శి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పాఠశాలలో గతంలో అనేక చెట్లను నాటించడం జరిగిందని వాటి సంరక్షణ కోసం తగు చర్యలు తీసుకున్నామని ఈరోజు నాటే మొక్కల సంరక్షణ కోసం గ్రామపంచాయతీ తరఫున ఒక వ్యక్తిని నియమిస్తున్నామని అన్నారు.విద్యార్థులు చదువుతోపాటు క్రమశిక్షణ కూడా ఉండాలని అన్నారు. గ్రామ పెద్దలు పాఠశాల నిర్వహిస్తున్న తీరును ప్రశంసిస్తూ పాఠశాల అభివృద్ధిలో తమ వంతు కృషి ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీహెచ్ఎస్ హెచ్ఎం సైదయ్య పాఠశాల ఉపాధ్యాయులు మల్లికార్జున్,శైలజ,గోపిరెడ్డి, సురేష్, మమత ,జ్యోతి,ఈశ్వరి గ్రామ పెద్దలు రామ్ శెట్టి కోటయ్య,నంద్యాల వీరారెడ్డి,శ్రీను,నిర్మల,వెంకటయ్య, గౌసియా బేగం, రాజు, మురళి మహేష్ ప్రభాకర్ రెడ్డి వీరాంజనేయులు జానీ పాషా సందీప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వరి పంట నందు కలుపు నివారణపై అవగాహన






**నమస్తే హైదరాబాద్ :** వేటపాలెం:వేటపాలెం మండలం దేశాయిపేట -1%ఊ% కొత్తపేట-1 మరియు రైతు సేవా కేంద్రాల పరిది లో పోలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమము లో మండల వ్యవసాయ అధికారి %వీ%. సరిత మాట్లాడుతు వరి పంట నందు కలుపు నివారణ పైవగాహన కల్పించారు.సంస్కృతీక కలుపు నివారణ పద్దతుల్లో భూమి తయారీ దున్నడం ,చదును చేయడము ద్వారా సరియిన భూమి తయారీ విత్తనాలను పాతిపెట్టడానికి మరియు కలుపు సంద్రత తగ్గించడానికి సహాయ పడుతోంది, విత్తనం ఎంపీక మంచి నాణ్యత గల మ%శీ%చి విత్తనాలను ఉపయోగించడం మరియు సరైన అంతరంతో బలమయిన పంట నిలబెట్టుకోవడం వల్ల కలుపు మొుక్కలను అదిగమించడ%శీ% లో సహాయపడతారు.కలుపు మందులు విత్తడానికి ముందు లేదా వెంటనే పెండిమెథలిన్ కలుపు మందులను వాడడం వల్ల కలుపు మొక్కలు పెరగకుండా నిరోదించవచ్చు. ఆవిర్భావం తర్వాత కలుపు మందులు ఫెనాక్షూప్రోప్- పి- ఇథైలే వంటి కలుపు మందులను నిర్దిష్ట రకాల కలుపు మొక్కలు పెరిగిన తర్వాత వాటిని నియత్రించటానికి ఉపయోగించవచ్చు. ఖరీఫ్ సీజన్ లోరైతులు తీసుకోవలసిన జాగ్రత్తలను ఏఓ ఎం.సరిత వివరించారు. నాన్యమైన వరి విత్తనాలను ఎంపిక చేసుకోవాలి అని సూచించారు. అలానే, రైతులు మరియు కౌలు రైతులు ఈ పంట నమోదును తప్పనిసరిగా చేయించుకోవలసినదిగా తెలియపరిచారు.ఈ కార్డు ద్వారా ప్రభుత్వ పథకాలకి ఎలిజిబుల్ అవుతారు అని తెలియపరిచారుడి ఏ పి యూరియా మరియు ఇతర ఫెర్టిలైజర్స్ వినియోగించుటలో సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమం లో ఏవో ఎం.సరిత , వ్యవసాయ విస్తరణ అధికారి ఎం. గోపి కృష్ణ,గ్రామ వ్యవసాయ సహాయకులు మనీషా మరియు రైతులు పాల్గొన్నారు.



**నమస్తే హైదరాబాద్ :** గిద్దలూరు టౌన్..మద్యం సేవించి, డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనం నడిపిన కేసు లో మేకల సతీష్ కుమార్ అను అతనికి గిద్దలూరు %ూజీఖీవీ% జడ్జి గారైన శ్రీ భరత్ చంద్ర , 80 రోజులు జైలు శిక్ష మరియు 10,000 జరిమానా విధిస్తూ ఈరోజు ఉత్తర్వులు జారీ చేసినారు. . సురేష్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ గిద్దలూరు

# ఫోరం ఫర్ ఆర్టీఐ రాష్ట్ర సదస్సు ,నరసరావు పేటలో ఘనంగా నిర్వహణ




**నమస్తే హైదరాబాద్ :** ఫోరం ఫర్ ఆర్టీఐ జాతీయ అధ్యక్షులు అమరావతి కి చెందిన ప్రత్తిపాటి.చంద్ర మోహన్ , నరసరావు పేట ఏం ఎల్ ఏ సి.హెచ్.అరవింద్ బాబు విశిష్ట అతిథిలు గా, నేషనల్ వైస్ ప్రెసిడెంట్ పల్నాడుజిల్లా కు చెందిన మట్టా.ప్రసాద్ సభా అధ్యక్షులుగా,రాయలసీమ కు చెందిన నేషనల్ జాయింట్ సెక్రటరీ కుప్పాల.అజయ్ ప్రసన్న కుమార్ గౌరవ అతిథిగా నరసరావు పేట లో ఆదివారం జరిగిన రాష్ట్ర సదస్సుకు పలు జిల్లాల నుంచి వచ్చిన ఎఫ్ ఆర్ టి ఐ నాయకత్వాలు,ఆర్ టి ఐ అవేర్నెస్ కార్యకర్తలు,అభిమానులతో ఇస్సప్పాలెం ,మహంకాళి దేవస్థానప్రాంగణంలో, వాసవి ఆర్యవైశ్య కళ్యాణ్ మండపంలో సమావేశం ఘనంగా నిర్వహించటం జరిగింది.ఈ కార్యక్రమానికి వివిధ పార్టీ ల జిల్లా అధ్యక్షులు సత్య నారాయణ, కుమార్, రామకృష్ణ,మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాసరావు, విద్యా వేత్త.శేషగిరి రావు,వివిధ రంగాల నిపుణులు కూడా విశిష్ట అతిథిలుగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్రముఖ విద్యా ప్రదాత,రెడ్ క్రాస్ సంస్థ సీనియర్ సభ్యులు,సామాజిక వేత్త, ఐన బత్తుల.మురళీ ను ఎఫ్ ఆర్ టి ఐ రాష్ట్ర సలహాదారుగా సభా వేదికగా ప్రకటించటం, ఎఫ్ ఆర్ టి ఐ జాతీయ శాఖ సహాయ కార్యదర్శి అజయ్ ప్రసన్న ,వారి తో ప్రమాణ స్వీకారోత్సవం ఘూవించటం జరిగింది.ఈ సందర్భంగా ఎఫ్ ఆర్ టీ ఐ అన్ని శాఖల నాయకత్వాలు, ఆర్య వైశ్య వాసవి మండపం కమిటీ సభ్యులు,లోకల్ ఏం ఎల్ ఎ గారు,సభకు విచ్చేసిన విశిష్ట అతిథిలు అందరి చేతుల మీదుగా బత్తుల.మురళీని ఘనంగా సత్క రించారు.ఈ సభలో మేధావులు,వక్తలు ఆర్ టి ఐ, లోకాయుక్త, హ్యూమన్ రైట్స్ మీద కార్యకర్తలకు, పెద్ద సంఖ్యలో పాల్గొన్న సామాన్య ప్రజలు ను,మహిళా మూర్తులు, యువత ను ఉద్దేశించి అవగాహన కార్యక్రమంనిర్వహించారు.ఈ సభావేదికగానే,ఫోరం ఫర్ ఆర్టీఐ తరపున నేషనల్ బెస్ట్ సోషల్ వర్కర్ అవార్డ్ ను తిరుపతి జిల్లా కు చెందిన సీనియర్ మ్యాథ్స్ లెక్చరర్ కుప్పాల.అజయ్ ప్రసన్న కుమార్ కు,జాతీయ ప్రెసిడెంట్, వైస్ ప్రెసిడెంట్, లోకల్ ఎం ఎల్ ఎ,ఎఫ్ ఆర్ టి ఐ రాష్ట సలహాదారు బత్తుల.మురళీ మరియు సభా వేదికను అలంకరించిన విశిష్ట అతిథిలు, వివిధ నాయకత్వాలు చేతుల మీదుగా షీల్డ్ ను ప్రదానం చేసి అభినందించడం జరిగింది. జిల్లా బెస్ట్ ప్రెసిడెంట్ గా, కర్నూలు కు చెందిన వై.ఎల్లప్పకు షీల్డ్ అందించి సన్మానించడం జరిగింది. ఈ సభలో ఎఫ్ ఆర్ టి ఐ ఫౌండర్ కంనేషనల్ ప్రెసిడెంట్ పి.చంద్ర మోహన్ ను, జాతీయ ఉపాధ్యక్షులు ఏం.ప్రసాద్ ను, జాతీయ, రాష్ట్ర శాఖ ల నాయకత్వాలు విక్టర్ పాల్ ను, యేసుదాసు ను, రమణ ను,డాక్టర్ అశోక్ ను,రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ అనిత ను, మహిళా నాయకత్వాలు ఝాన్సీ, గౌరీ పూర్ణిమ, చానా,వాణి ,లక్ష్మీ, అమృత మొదలైన వారిని,బహుజన టైమ్స్ పేపర్, న్యూస్ చానల్స్ ఏండి, ఎడిటర్ దుర్గా ప్రసాద్ ను, ఛాన్విక జ్యోతి న్యూస్ పేపర్ ఎడిటర్ ఉదయ్ కుమార్ ను, ఎఫ్ ఆర్ ఎఫ్ ఆర్ టి ఐ వివిధ జిల్లాల ప్రముఖ లీడర్షిప్స్, నిబద్ధత గల ఆక్టివ్ మెంబెర్స్ కు, %మీూా% అరవింద్ బాబు, బత్తుల.మురళీ, కమిటీ సభ్యులు,వేదికను అలంకరించిన అతిథులు చేతుల మీదుగా,షీల్డ్స్ ప్రెసెంట్ చేసి సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా నూతనంగా చేరిన పలువురు ఆక్టివ్ మెంబెర్స్ అందరికీ ఐడి కార్డు లు అందచేయటం జరిగింది.ప్రజా సమస్యలు, ఎఫ్ ఆర్ టి ఐ విధి విధానాల మీద ఆక్టివ్ గా లేని కొన్ని జిల్లాల వారి స్థానంలో నూతన అధ్యక్షులను,కార్యదర్శులను,ఉపాధ్యక్షులు ను ప్రకటించటం జరిగింది.పురుషులతో పాటు, మహిళా ఆక్టివ్ సభ్యులు, కమిటీ మెంబెర్స్ ఎక్కువ సంఖ్యలో పాల్గొనటం విశేషం.బోజన విరామం అనంతరం ఫోరం ఫర్ ఆర్ టి ఐ జాతీయ,రాష్ట్ర, జిల్లా, మండల ,పట్టణ నాయకత్వాలు,ముఖ్య ఆక్టివ్ మెంబెర్స్ తో అంతర్గత సమావేశం నిర్వహించి, చివరగా ఓట్ ఆఫ్ థాంక్స్ తో రాష్ట్ర సదస్సును దిగ్విజయంగా ముగించారు.

# "సుపరిపాలనలో తొలి అడుగు - ఇంటింటికి ప్రచారం"



**నమస్తే హైదరాబాద్ :** వినుకొండ పట్టణం, 27 వార్డ్ స్వీపర్ కాలనీ లో "సుపరిపాలనలో తొలి అడుగు - ఇంటింటికి ప్రచారం" ఈ కార్యక్రమంలో ప్రభుత్వ చీఫ్ విప్ మరియు వినుకొండ శాసనసభ్యులు జి.వి. ఆంజనేయులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జివి ఇంటింటికీ తిరిగి ప్రజలతో ముచ్చటించారు. ప్రభుత్వ నూతన సంక్షేమ పథకాలు, సుపరిపాలన లక్ష్యాలు, మరియు వాటి అమలు తీరు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తల, మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.



**నమస్తే హైదరాబాద్ :** వినుకొండ పట్టణం 22 వార్డ్ లోలి పటాన్ వారి వివాహ వేడుకలోలి ప్రభుత్వ చీఫ్ విప్ జి.వి. ఆంజనేయులు పాల్గొన్నారునూతన వధూవరులను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమాలలో యాక్టివ్గా పాల్గొంటున్న బ్రహ్మయ్య





**నమస్తే హైదరాబాద్ :** పెదకూరపాడు నియోజకవర్గ శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్ ఆదేశాల మేరకు పెదకూరపాడు మండల పార్టీ నూతన అధ్యక్షులు ఏటుకూరి బ్రహ్మయ్య కూటమి ప్రభుత్వం అట్టహాసంగా మొదలుపెట్టిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాలలో గత 12 రోజుల నుండి పెదకూరపాడు మండలంలో యాక్టివ్ గా పాల్గొని గ్రామాలలో గడప గడపకు తిరిగి కూటమి ప్రభుత్వం ఇప్పటి వరకు చేపట్టిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను తెలియపరుస్తున్నారు మంగళవారం చిన్నమక్కెన గ్రామంలో ఇంటింటికి తిరిగారు బ్రహ్మయ్య ఆయన వెంట మండల నాయకులు కార్యకర్తలు కూటమి అభిమానులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొంటున్నారు

# ఆటోలో వెళుతున్న మహిళపై కత్తితో దాడి



**నమస్తే హైదరాబాద్ :** చీరాల: ఓ మహిళ పై గుర్తు తెలియని వ్యక్తులు దాడి చేసిన ఘటన చీరాల ముంతావారి సెంటర్ సమీపంలో మంగళవారం చోటుచేసుకుంది కావటి కృష్ణ వేణి అనే మహిళ ఆటోలో వెళుతుండగా గుర్తు తెలియని వ్యక్తులు స్కూటీపై వచ్చి కత్తితో దాడి చేసి పరారయ్యారు. బాధిత మహిళ కృష్ణవేణి చీరాల ప్రభుత్వ వైద్యశాలలో చేరి చికిత్స పొందుతూ జరిగిన సంఘటనపై అవుట్ పోస్ట్ పోలీసులకు ఫిర్యాదు చేసింది వన్ టౌన్ సి ఐ సుబ్బారావు విచారణ చేపట్టారు.

# గిరిజన ప్రాంతాల అభివృద్ధే ధ్యేయం

ఆసిఫాబాద్/ఆసిఫాబాద్‌రూరల్, జూలై 15 గిరిజన ప్రాంతాల అభివృద్ధే ధ్యేయంగా కేంద్ర ప్రభుత్వం పలు పథకాలు అమలు చేస్తోందని కేంద్ర రోడ్డు రవాణా, రహదారులు, కార్పొరేట్ వ్యవహారాలశాఖ సహాయమంత్రి హర్ష మల్హోత్రా అన్నారు. జిల్లాలో రెండు రోజుల పర్యటనలో భాగంగా మంగళవారం జిల్లా కేంద్రంలో శ్యాంప్రసాద్ ముఖర్జీ రూర్బన్ నిధులు రూ. కోటి యాభై లక్షలతో నిర్మించిన కేంద్ర గ్రంథాలయాన్ని, ఎంపీడీవో కార్యాలయ అవరణలో నిర్మించిన ఇందిరమ్మ నమూనా ఇంటిని, మండలంలోని తుంపల్లి గ్రామంలో జల్ జీవన్ మిషన్ కింద నిర్మించిన రక్షిత మంచినీటి పథకాన్ని పరిశీలించారు. అనంతరం కలెక్టరేట్‌లో కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ జిల్లాలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేపట్టి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులపై కోట్లాది రుపాయలు ఖర్చు చేస్తున్నామని చెప్పారు. నిర్ణీత సమయంలో పథకాలు లబ్ధిదారులకు చేరే విధంగా అదికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను జిల్లాలో అమలు చేసేందుకు, అర్హులకు లబ్ధి చేకూరే విధంగా కృషి చేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వం దేశంలో 117 అస్పిరేషనల్ జిల్లాలను గుర్తించిందని చెప్పారు. ఆసిఫాబాద్ జిల్లా కూడా అందులో ఎంపికైందన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ సంకల్పం ప్రకారం ప్రతి అస్పిరేషనల్ జిల్లాలో నీతి ఆయోగ్ ద్వారా గిరిజనులకు మౌలిక వసతుల కల్పనకు క్షేత్రస్థాయిలో సమీక్షించేందుకు కేంద్ర మంత్రులు పర్యటించి లబ్ధిదారులతో మాట్లాడి వివరాలు తెలుసుకుంటున్నారని అన్నారు. కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న ప్రధానమంత్రి జన్‌మన్ పథకంలో భాగంగా పీవీటీజీ గిరిజనుల గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. జాతీయ జల్ మీషన్ కింద శుద్ధమైన తాగునీటిని అందిస్తున్నామన్నారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద వంద రోజుల పనిని కూలీలకు కల్పించాలని ప్రదానమంత్రి గ్రామీణ్ సడక్ యోజన కింద మంజూరైన రహదారుల పనులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. పోషణ్ అభియాన్ కింద గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు పోషకాహారం అందించాలన్నారు. అంతకు ముందు గ్రంథాలయంఆవరణలో మొక్కలు నాటారు. సంక్షేమ పథకాల పని తీరుపై లబ్ధిదారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. సమావేశంలోకలెక్టర్ వెంకటేష్ దోత్రే, ఎస్పీ కాంతిలాల్ పాటిల్, అదనపు కలెక్టర్లు దీపక్ తివారి, డేవిడ్, డీఎఫ్‌వో నీరజ్‌కుమార్, ఏఎస్పీ చిత్తరంజన్, సబ్ కలెక్టర్ శ్రద్ధాశుక్ల, ఎమ్మెల్యేలు కోవ లక్ష్మి, హరీష్‌బాబు పాల్గొన్నారు.

# నిరుద్యోగులకు గుడ్ న్యూస్..

ప్రభుత్వ ఉద్యోగం అనేది ప్రతి ఒక్కరి కల. ప్రభుత్వం జాబ్ కోసం కొందరు ఎన్నో ఏళు కష్టపడుతుంటారు. ప్రభుత్వ నోటిఫికేషన్ల కోసం వెయ్యి కళ్లతో ఎదురుచూస్తుంటారు. కానీ ప్రభుత్వాలు ఉద్యోగాల భర్తీపై తాత్సారం చేస్తుంటాయి. ఇక ఏపీ ప్రభుత్వం ఉద్యోగాల భర్తీపై ఫోకస్ పెట్టింది. ఇటీవలే మెగా డీఎస్సీని నిర్వహించి.. 16,347 టీచర్ల పోస్టులను భర్తీ చేసింది. ఇప్పుడు మరో నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. అటవీ శాఖలో 691 ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్ జారీ చేసింది. ఈ నోటిఫికేషన్ ద్వారా బీట్ ఆఫీసర్స్, అసిస్టెంట్ బీట్ ఆఫీసర్ పోస్టులను భర్తీ చేయనుంది. ఇందులో ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ %-% 256, అసిస్టెంట్ బీట్ ఆఫీసర్ %-% 435 పోస్టులు ఉన్నాయి. అర్హులైన అభ్యర్థులు జూలై 16 నుంచి అగస్టు 5లోపు దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది.

# మంత్రి గొట్టిపాటి రవికుమార్, సీఎండి రైతులకు న్యాయం చేయరా!



**నమస్తే హైదరాబాద్ :** మండలంలోని విఆర్ కోట రైతులు డిపాజిట్ ను చెల్లించి వ్యవసాయ విద్యుత్తు కనెక్షన్లను పొందారు. కొందరు రైతులు అనధికార విద్యుత్తు కనెక్షన్లను ఏర్పాటుచేసుకున్నారు. ఈ నేపథ్యంలో రైతులకు లోవోల్టేజీ వల్లన పంటలకు నీరు అందటం లేదని పలువురు వాపోతున్నారు. విఆర్ కోట నుంచి తూ నుగుంట వెళ్లే వైపున వాగు దగ్గర, మన్నేరు తదితర ప్రాంతాలలో అక్రమ విద్యుత్ కనెక్షన్ లను ఏర్పాటుచేసుకున్నారు. సమస్యను పలుమార్లు అధికారులకు తెలిపినప్పటికీ ఫలితం లేదని వాపోతున్నారు. ఇప్పటికైనా విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, సిఎండి, అధికారులు జోక్యము చేసుకుని కావాలని పలువూరు రైతులు కోరుతున్నారు.

## కేంద్ర హోం మంత్రి అమిత్ షా నీ కలిసిన సీఎం చంద్రబాబు, ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి



**నమస్తే హైదరాబాద్ :** ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రినారా చంద్ర బాబు నాయుడు ఢిల్లీ పర్యటనలో భాగంగా కేంద్ర హోంమంత్రి అమిత్ షా ని ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా ఆంధ్ర రాష్ట్ర ముఖ్య మంత్రినారా చంద్రబాబు నాయుడు , ఒంగోలు పార్లమెంట్ సభ్యులుమాగుంట శ్రీనివాసులు రెడ్డి మంగళవారం కలిశారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ సభ్యులు ఉన్నారు

## పీవీ చిత్రపటానికి నివాళులు..

### ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసిలు రెడ్డి



**నమస్తే హైదరాబాద్ :** ఢిల్లీలో ప్రధానమంత్రి మ్యూజియం అండ్ లైబ్రరీ లో "ది లైఫ్ అండ్ లెగసీ ఆఫ్ పీవీ నరసింహారావు" కార్యక్రమం సందర్భంగా ఆయన చిత్రపటానికి ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డిని వాళు ్లనుఅర్పించారు. ఈ కార్యక్రమంలోపాల్గొన్నారు.



# రామాపురం లో ఎస్సీల భూములకు రక్షణ కరువు







**నమస్తే హైదరాబాద్ :** పెదకూరపాడు మండలం రామాపురం గ్రామంలోని సర్వేనెంబర్ 35 పొలంలో ఉన్న ఎస్సీలకు కేటాయించిన భూములను గ్రామంలోని రైతులు కబ్జా చేస్తున్నారని మంగళవారం మీడియాకు ఎస్సీలు తెలిపారు అదేమిటనే ఎస్సీలు రైతులను ప్రశ్నిస్తే మీకు దిక్కు ఉన్నా చెప్పుకోమని బెదిరిస్తున్నారని అన్నారు ఎస్సీలకు గ్రామాలలో రక్షణ లేదా ప్రభుత్వాలు పట్టించుకోవా అని ఆవేదన వ్యక్తం చేశారు సంబంధిత అధికారులు వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని తెలిపారు

# మోడల్ స్కూల్లో విద్యార్థునుల పట్ల అసభ్యంగా ప్రవర్తించిన వార్డెన్ సౌరి భాయ్

## వార్డెన్ సౌరిభాయ్ ని చితకబాదిన విద్యార్థినుల తల్లిదండ్రులు ....

**నమస్తే హైదరాబాద్ :** కారంపూడి మోడల్ హైస్కూల్లో హాస్టల్లోని విద్యార్థినిల పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తుందంటూ బాలికల తల్లిదండ్రులు వార్డెన్ సౌరి బాయ్ ని చితకబాదారు.. హాస్టల్లో విద్యార్థులను పట్ల యూట్యూబ్లో బూతు బొమ్మలు చూపిస్తుందని, బాలికలను బయటకు తీసుకెళ్లడవే కాకుండా బయట వ్యక్తులను లోపలికి తీసుకురావటం తను చెప్పింది చేయాల్సిందేనని హాస్టల్లో ఉంటున్న బాలికలను బెదిరిస్తుందని విద్యార్థుల తల్లిదండ్రులు వాపోయారు... సౌరి భాయ్ పిల్లలు స్నానాలు చేసేటప్పుడు ఫోటోలు తీయటం నా మాట వినకపోతే మీ తల్లిదండ్రులకు ఫోన్ చేసి మీ పట్ల అసభ్యకరంగా చెప్తానని బెదిరించడం జరుగుతుందని అన్నారు. గతంలో పలుమార్లు స్కూల్ ప్రిన్సిపాల్ నయోమికి ఫిర్యాదు చేసిన పట్టించుకోలేదని తల్లిదండ్రులు తెలుపుతున్నారు.. సౌరి భాయ్ పై గతంలో పోలీస్ స్టేషన్లో సైతం ఫిర్యాదు చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి.. మోడల్ స్కూల్లో సీటు వచ్చిన బాలికలను హాస్టల్లో చేర్చాలంటే భయమేస్తుందని ఇప్పటికైనా ఇటువంటి వారిపై ఉన్నత అధికారులు చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు....

ప్రిన్సిపాల్ నయోమి, ఉన్నత అధికారులు నిర్లక్ష్యమే సంఘటనకు కారణమా

వార్డెన్ సౌరీ బాయ్ పట్ల హాస్టల్లో ఉంటున్న బాలికలు వారి తల్లిదండ్రులు పలుమార్లు ఫిర్యాదు చేసిన చూసి చూడనట్లుగా వ్యవహరించడంతో ఆమె ఆగడాలకు మరింత ఎక్కువ అయ్యాయి. గతంలోని మోడల్ స్కూల్లో సీట్లు కావాలంటే దొరకని పరిస్థితి ఉ ండేది ప్రస్తుతం మోడల్ స్కూల్ లో చేర్చాలంటేనే తల్లిదండ్రులు భయపడాల్సిన పరిస్థితి




వచ్చింది మోడల్ స్కూల్ లోని సాయంత్రం బయట విద్యార్థులను బయటకు పంపే సమయంలో కొంతమంది యువత బైకులపై చక్కర్లగొడుతూ ఆడపిల్లల పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తున్న చూసి చూడన్నట్లు వ్యవహరిస్తున్నారు తప్ప స్కూల్ ప్రిన్సిపాల్, అధ్యాపకులు సైతం పట్టించుకున్న దాఖలాలు లేవు.. ఇప్పటికైనా ఉన్నత అధికారులు మోడల్ స్కూల్ పై ప్రత్యేక దృష్టి సారించి తగు చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులు కోరుతున్నారు...

# దొడ్డ నారాయణ రావు కి నివాళులర్పిస్తున్న బిజెపి రాష్ట్ర, జిల్లా అధ్యక్షులు



**నమస్తే హైదరాబాద్ :** సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గ చిలుకూరు మండల కేంద్రంలో స్వతంత్ర సమరయోధుడు మాజీ ఎంపీపీ నేటి తరానికి ఆదర్శమని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు ఎన్ రామచంద్రరావు అన్నారు. మంగళవారం చిలుకూరులో దొడ్డ నారాయణరావు నివాసంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దొడ్డ నారాయణరావు ప్రజా ప్రతినిధిగా సిపిఐ పార్టీ నాయకుడిగా తెలంగాణ సాయుధ పోరాట యోధుడిగా ప్రజల్లో గొప్ప మహోన్నత వ్యక్తిగా పేరు తెచ్చుకున్నారని అన్నారు. దొడ్డ ఆశయాలను ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో దొడ్డ కుటుంబ సభ్యులు మరియు బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్ర రావు మరియు జిల్లా అధ్యక్షురాలు చల్లా శ్రీలత రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి యశ్వంత్,సుగుణ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి కొండా శ్రీనివాస్ గౌడ్, కొల్లు నరసయ్య, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

# ఆయన 17 భాషలు అనర్గళంగా మాట్లాడేవారు.. ఇప్పుడు కొందరు హిందీ ఎందుకంటున్నారు- సీఎం చంద్రబాబు



ఢిల్లీ పర్యటనలో ఉన్న ఏపీ సీఎం చంద్రబాబు ఢిల్లీ ప్రధాన మంత్రుల సందర్శన శాల,(తీన్ మూర్తి భవన్)లో ఏర్పాటు చేసిన దివంగత మాజీ ప్రధాని పీవీ నర్సింహారావు సంస్మరణ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా "ది లైఫ్ అండ్ లెగసీ ఆఫ్ పివి నరసింహారావు" అనే అంశంపై సీఎం చంద్రబాబు ప్రసంగించారు. దేశానికి అనేక రంగాల్లో సేవలందించిన మహానీయుడు మాజీ ప్రధాని పీవీ నరసింహారావు అని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిలో ఆయన సేవలు మరవలేనివని తెలిపారు. ఆర్థిక సంస్కరణలు అనగానే గుర్తొచ్చే మొదటి పేరు ఆయనదేనని సీఎం తెలిపారు. దేశం ఎదుర్కొనే సామాజిక ,రాజకీయ ఆర్థిక సవాళ్లను తెలిసిన నేతల్లో పీవీ ఒకరని సీఎం అన్నారు.

1991 నాటికి భారత్ తీవ్రమైన ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంటుంది. సరైన విధానాలు లేక భారత ఆర్థిక వ్యవస్థ ఆస్తవ్యస్తంగా ఉండేది. ఆ సమయంలో చారిత్రాత్మక ఆర్థిక సంస్కరణలను తీసుకువచ్చిన పీవీ దేశాన్ని అభివృద్ధి బాటలో నడిపించారని సీఎం చంద్రబాబు గుర్తుచేశారు. పీవీ నరసింహారావు తీసుకున్న చర్యలతోనే దేశంలో ఐటీ విప్లవం పుట్టుకొచ్చిందని సీఎం తెలిపారు. ఆయన తీసుకు వచ్చిన ఆర్థిక సంస్కరణల ఫలాలను ఇప్పుడు పొందుతున్నామన్నారు. దేశానికి ఆయన చేసిన సేవలు ఎవరు మర్చిపోలేదుని చంద్రబాబు తెలిపారు. నాడు పివి 17 భాషల్లో అనర్గలంగా మాట్లాడేవారు.. కానీ ఇప్పుడు కొందరు హిందీ నేర్చుకోవడం ఎందుకు అంటున్నారని చంద్రబాబు అన్నారు. పెట్టుబడిదారులు సులభంగా వచ్చేలా చర్యలు తీసుకున్నారు. దేశంలో పారిశ్రామిక పురోగతికి బాటలు వేశారు. పీవీ తీసుకున్న చర్యల వల్లే ఐటీ విప్లవం వచ్చింది. పీవీ తెచ్చిన సంస్కరణలను వాజ్‌పేయీ కొనసాగించారు. వాజ్‌పేయీ హయాంలో హైవేలు, ఎయిర్‌పోర్టులు, పోర్టులు వచ్చాయన్న చంద్రబాబు.. 2014లో మోదీ కూడా అనేక సంస్కరణలు తెచ్చారని చెప్పారు. 'మోదీ హయాంలో భారత్ పేరు ప్రపంచవ్యాప్తంగా మారుమోగుతోంది.. అనేక దేశాలతో మోదీ మంచి సంబంధాలు కొనసాగిస్తున్నారు. 'సబ్ కా సాథ్.. సబ్ కా వికాస్.. సబ్ కా విశ్వాస్' పేరుతో ముందుకెళు _న్నాం.. ప్రపంచంలో నాలుగో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా నిలిచాం. యువత ఆశలు, ఆకాంక్షల సాధనకు మోదీ కృషి చేస్తున్నారు. వికసిత్ భారత్ పిలుపుతో దేశ రూపురేఖలు మారుతున్నాయి. ప్రపంచం ఎదుర్కొనే అనేక సమస్యలకు మనం పరిష్కారం చూపిస్తున్నాం.. మోదీ సంస్కరణల వల్ల దేశం వేగంగా అభివృద్ధి చెందుతోంది. అని చంద్రబాబు చెప్పారు. ఈ ఉదయం ఢిల్లీకి వెళ్లిన ఏపీ సీఎం చంద్రబాబు.. రెండు రోజుల పాటు ఢిల్లీలోనే ఉంటారు. పలువురు కేంద్రమంత్రులతో భేటీ కానున్నారు. నీతి ఆయోగ్ సభ్యుడు డాక్టర్ వీకే సారస్వత్‌తో పాటు.. ఢిల్లీ మెట్రో ఎండీతో భేటీ కానున్నారు సీఎం చంద్రబాబు. ఏపీకి సంబంధించిన పలు అంశాలపై చర్చించబోతున్నారు. వీటితోపాటు, ఢిల్లీలో పలు కార్యక్రమాల్లో పాల్గొనబోతున్నారు సీఎం చంద్రబాబు.

# పెంచికల్ దిన్నె లో సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ

**నమస్తే హైదరాబాద్ :** నేరేడుచర్ల మండల పరిధిలోని పెంచికల్ దిన్న గ్రామంలో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ బుధవారం చేయడం జరిగింది. నీటిపారుదల శాఖ మరియు సివిల్ సప్లై శాఖ మంత్రి కెప్టెన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి మరియు నేరేడుచర్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొణతం చిన్న వెంకటరెడ్డి సహకారంతో కట్ట వెంకటేశ్వరరావు రూ. 60 వేలు, కోడి రెక్క వెంకటి రూ. 62,500, కట్ట సాయి రూ. 40 వేలు, చిలక రాజు జానకమ్మ రూ. 25000, మోక్షిత్రూ. 27,500 చెక్కుల పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు వల్లంశెట్ల లచ్చయ్య, మండల నాయకులు వీరమాచినేని కృష్ణయ్య, గ్రామ శాఖ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెరుగు నాగరాజు, కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు సిద్ధపంగా ఆర్కె, కాంగ్రెస్ పార్టీ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు భార్గవ సైదులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పెండెం హరిబాబు, వల్లంశెట్ల వెంకటేశ్వరరావు, సిద్దపంగ సోమయ్య, మైనార్టీ సెల్ నాయకులు షేక్ జానీ, పిఎసిఎస్ డైరెక్టర్ కట్ట సుధాకర్, సిద్ధపంగ సైదులు, కోడిరెక్క పవన్, సిరికొండ రామకృష్ణ, కోడి సైదులు, కందుల రవి, ఒగ్గు సైదులు, శ్రీను, కృష్ణ చారి తదితరులు పాల్గొన్నారు.




# సినిమా



## మహేష్, రాజమౌళి సినిమా.. సెంథిల్ ఎందుకు లేరు..?

తెలుగు సినిమా ఇండస్ట్రీలో అత్యంత ప్రతిష్టాత్మకంగా తెరకెక్కుతోంది %యావీదీ%29. ఇండియన్ సినిమా స్థాయిని అంతర్జాతీయంగా తీసుకెళ్లిన క్రియేటివ్ డైరెక్టర్ ఎస్.ఎస్. రాజమౌళి. ఆయన డైరక్షన్‌లో ట్రిపుల్ ఆర్ తర్వాత వస్తున్న సినిమా.. అందులోనూ ఇంటర్నేషనల్ స్టాండర్డ్స్ తో తెరకెక్కుతున్న సినిమా కావడంతో వరల్డ్ వైడ్ బజ్ ఉంది. ఇప్పటిదాకా ప్యాన్ ఇండియా సినిమా కూడా చేయని మహేష్‌ని, ఏకంగా ఇంటర్నేషనల్ స్టార్‌గా ఎస్టాబ్లిష్ చేయడానికి రాజమౌళి అన్ని రకాల జాగ్రత్తల్నీ తీసుకుంటున్నారు. మాస్, యాక్షన్, అడ్వెంచర్, ఎమోషన్, విజువల్స్%ౌ% ప్రతి యాంగిల్‌లోనూ ది బెస్ట్ అనిపించుకునేలా తెరకెక్కించి శభాష్ అనిపించుకోవాలన్న ఏకైక లక్ష్యంతో పనిచేస్తున్నారు జక్కన్న.ప్రీ ప్రొడక్షన్ స్టేజ్ దాటి, విజువలైజేషన్ ఫేజ్‌లోకి ఆల్రెడీ ఎంట్రీ ఇచ్చేసింది ఎస్ ఎస్ ఎంబీ29. ఆల్రెడీ కొన్ని షెడ్యూల్స్ కంప్లీట్ అయ్యాయి. ఈ పని చేశాం.. అని ప్రత్యేకించి రాజమౌళి ఎక్కడా ఏమీ చెప్పకపోయినా, అన్నీ విషయాలను ఏదో రకంగా కనుక్కుంటూనే ఉన్నారు అభిమానులు. తనదైన టీమ్‌తో ఎప్పుడూ ముందుకు నడిచే రాజమౌళి ఎస్ ఎస్ ఎంబీ 29కి మాత్రం సెంథిల్ ని తనవెంట పెట్టుకోలేదు. రాజమౌళి %-% సెంథిల్ కాంబో ఈ సినిమాలో లేదన్న నిజాన్ని చాలా మంది ఇంకా నమ్మలేకపోతున్నాయి. వారిద్దరి కాంబినేషన్‌కి ఉన్న క్రేజ్ అలాంటిది మరి. మగధీర, ఈగ, బాహుబలి, %===% లాంటి విజువల్ స్పెక్టాకిల్స్ కి ఈ కాంబో కలిసి పనిచేసింది. మరి ఎస్ ఎస్ఎంబీ29కి మాత్రం సెంథిల్ ఎందుకు పనిచేయడం లేదు? ఈ విషయాన్ని లేటెస్ట్ గా ఓ ఇంటర్వ్యూలో అడ్రస్ చేశారు సెంథిల్. 'అది సంపూర్ణంగా రాజమౌళి నిర్ణయం. ఆయన కొత్తగా ఏదో ట్రై చేయాలని అనుకున్నట్టున్నారు. అలా మూవ్ అయ్యారు' అని ఓపెన్ అయ్యారు సెంథిల్.ఓ వైపు సెంథిల్ చెప్పిన విషయం, మరోవైపు ఎస్ ఎస్ ఎంబీ29లో మాస్ సాంగ్ పక్కాగా ఉంటుందనే న్యూస్‌తో ట్రెండింగ్‌లోకి వచ్చేసింది ఎస్ ఎస్ ఎంబీ హ్యాష్ ట్యాగ్. 'గుంటూరు కారం'లో కుర్చీ మడతపెట్టి.. సాంగ్‌కి మహేష్ వేసిన స్టెప్పులు లాంటివే.. ఇప్పుడు రాజమౌళి సినిమాలోనూ ఉండే అవకాశాలు మెండుగా ఉన్నాయనే టాక్ వినిపిస్తోంది. ఈ మాటలు వైరల్ కాగానే.. ఇందులో స్టెప్పులేసే స్పెషల్ లేడీ ఎవరని ఆరా తీస్తున్నారు ఆడియన్స్. హైదరాబాద్ పరిసరాల్లో ఈ సాంగ్ కోసం ఓ స్పెషల్ సెట్ కూడా వేశారని టాక్. మార్కెట్ ప్లేస్ థీమ్‌తో సాగుతుందట ఈ సాంగ్. రియల్ లొకేషన్స్ ని రీక్రియేట్ చేయడానికి సన్నాహాలు జరుగుతున్నాయి. వీటన్నిటినీ బట్టి చూస్తుంటే, రాజమౌళి %-% మహేష్ బాబు కాంబో సరికొత్త హై బెంచ్ మార్క్ సెట్ చేయనుంది అనడంలో సందేహం లేదని ఖుషీ అవుతున్నారు ఘట్టమనేని ఫ్యాన్స్.





## చిన్న చిన్న ఆకులు.. ఇవేం చేస్తాయ్ అనుకునేరు.

ప్రస్తుత కాలంలో ఎన్నో అనారోగ్య సమస్యలు వెంటాడుతున్నాయి.. ఇలాంటి పరిస్థితుల్లో ఆరోగ్యాన్ని కాపాడుకునేందుకు మంచి ఆహారాన్ని తీసుకోవడం, అలాగే.. ఆరోగ్యకరమైన జీవనశైలిని అవలంభించడం ముఖ్యం.. అయితే.. అలాంటి మంచి ఆహారాల్లో మన పెరట్లో పెరిగే మునగ ఒకటి.. మునగ చెట్టును ఇంటి ముందు.. చిన్న స్థలంలో కూడా సులభంగా పెంచుకోవచ్చు.. మునగ కాయ మాత్రమే కాదు.. దాని ఆకులు కూడా తినడానికి చాలా రుచికరంగా ఉంటాయి. మునగ కాయతోపాటు.. మునగ ఆకుల్లో ఎన్నో పోషకాలు దాగున్నాయి.. ముఖ్యంగా మునగ ఆకుల్లో యాంటీఆక్సిడెంట్లు, క్లోరోఫిల్, విటమిన్ సి, ప్రోటీన్, కాల్షియం మొదలైన శరీరానికి అవసరమైన అనేక పోషకాలతో సమృద్ధిగా ఉంటాయి.. అందుకే.. ఈ ఆకులను పోషకాల నిధిగా పేర్కొంటారు..

మునగాకు అనేక ఆరోగ్య ప్రయోజనాలను కలిగి ఉంది. ఇది విటమిన్లు, ఖనిజాలు.. యాంటీఆక్సిడెంట్ల మంచి వనరు. మునగాకు రక్తపోటును నియంత్రించడంలో, రోగనిరోధక శక్తిని పెంచడంలో, జీర్ణక్రియను మెరుగుపరచడంలో సహాయపడుతుందని.. ఇంకా, ఇది నొప్పిని తగ్గించడానికి, చర్మం.. జుట్టును సంరక్షించడానికి కూడా ఉపయోగపడుతుందని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు.

ఇలా.. అనేక పోషకాలతో నిండిన మునగాకులను మన రోజువారీ ఆహారంలో చేర్చుకోవడం వల్ల మధుమేహం, అధిక బిపి, గుండె జబ్బులు, కంటి సమస్యలు, ఆర్థరైటిస్ వంటి ఆరోగ్య సమస్యల నుండి మనల్ని దూరంగా ఉంచవచ్చని చెబుతున్నారు. అయితే.. మునగాకు ప్రధానంగా ఏ తీవ్రమైన ఆరోగ్య సమస్యల నుండి మనల్ని దూరంగా ఉంచుతుందో ఇప్పుడు తెలుసుకుందాం..

డయాబెటిస్:

మునగాకులను డయాబెటిస్ ఉన్నవారికి దేవుడిచ్చిన వరంలా భావిస్తారు. దీని యాంటీ-డయాబెటిక్ లక్షణాలు శరీరంలో రక్తంలో చక్కెరను తగ్గించడంలో.. చక్కెరను నియంత్రణలో ఉంచడంలో ప్రభావవంతమైన సహజ ఔషధంగా పనిచేస్తాయి.

అధిక రక్తపోటు:


మునగాకుల్లో పొటాషియం పుష్కలంగా లభిస్తుంది. ఇది రక్త నాళాలు సరిగ్గా పనిచేయడానికి సహాయపడటం ద్వారా అధిక రక్తపోటును నియంత్రించడంలో ప్రయోజనకరంగా ఉంటుందని నిరూపించబడింది.

క్యాన్సర్ వంటి తీవ్ర వ్యాధులను నియంత్రిస్తుంది:

పాలకూరలో యాంటీఆక్సిడెంట్లు, జింక్, విటమిన్ సి వంటి ముఖ్యమైన పోషకాలు ఉన్న మునగాకును తినడం వల్ల క్యాన్సర్ వంటి తీవ్రమైన వ్యాధులను నివారించవచ్చు. క్యాన్సర్ రోగులు దీనిని తినడం ద్వారా క్యాన్సర్ కణాలతో సమర్థవంతంగా పోరాడవచ్చు.

జీర్ణవ్యవస్థ బాగుంటుంది:

మునగాకులో ఫైబర్ అధికంగా ఉండటం వల్ల, దాని వినియోగం జీర్ణవ్యవస్థ పనితీరును మెరుగుపరచడంలో సహాయపడుతుంది. ఇది పొట్టలో పుండ్లు, అజీర్ణం, మలబద్ధకం వంటి సమస్యల నుండి ఉపశమనం కలిగిస్తుంది.



## కాకర ఆరోగ్యానికి మంచిదే.

చేదుగా ఉన్నప్పటికీ కాకరకాయ ఆరోగ్యానికి అనేక విధాలుగా మేలు చేస్తుంది. దీనిని తినడం వల్ల రక్తంలో చక్కెర, కొలెస్ట్రాల్ స్థాయిలను నియంత్రించవచ్చు. అందుకే దీనిని తరచుగా ఆహారంలో భాగంగా తీసుకోవాలని ఆరోగ్య నిపుణులు చెబుతుంటారు. ఇందులో అనేక రకాల పోషకాలు పుష్కలంగా ఉంటాయి. కేలరీలు, ప్రోటీన్, కొవ్వు, కార్బోహైడ్రేట్లు, ఫైబర్, అలాగే విటమిన్లు, ఖనిజాలు, యాంటీఆక్సిడెంట్లు కూడా అధికంగా ఉంటాయి. కాకరకాయ విటమిన్ సికి అద్భుతమైన మూలం.

ఒక కప్పు కాకరలో విటమిన్ సి దాదాపు 41.5 గ్రాములు ఉంటుంది. ఇందులో మంచి మొత్తంలో ఫోలేట్ కూడా ఉంటుంది. ఇది విటమిన్ %దీ%9 సహజ రూపం. ఇది కణాల పెరుగుదల, అభివృద్ధికి అవసరం. అంతేకాకుండా కాకరకాయలో సోడియం ఎక్కువగా ఉంటుంది. ఇందులో పాలకూర కంటే రెండు రెట్లు ఎక్కువ కాల్షియం, అరటిపండ్ల కంటే రెండు రెట్లు ఎక్కువ పొటాషియం ఉంటుంది. కాకరకాయలో యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. అవి కణాలను మంట, ఆక్సీకరణ నష్టం నుంచి రక్షిస్తాయి. కానీ కొంతమంది కాకరకాయ తినడం వల్ల మేలు కంటే హాని ఎక్కువగా జరుగుతుంది. ఇందులోని అధిక పోషకాలు కారణం. కాబట్టి ఇది ఎవరికి మంచిది కాదో ఇక్కడ తెలుసుకుందాం.. గర్భిణీ స్త్రీలు, పాలిచ్చే తల్లులు కాకరకాయకు దూరంగా ఉండటం మంచిది.

జీర్ణ సమస్యలు, వాంతులు, విరేచనాలతో బాధపడేవారు కాకరకాయ తినకుండా ఉండాలి. ఎందుకంటే ఇది అటువంటి సమస్యలను మరింత తీవ్రతరం చేసే అవకాశం ఉంది. అలాగే, గ్యాస్ట్రిక్ సమస్యలు ఉన్నవారు కాకరకాయకు దూరంగా ఉండాలి. శారీరకంగా బలహీనంగా ఉన్నవారు ఎక్కువ కాలం ఉపవాసం ఉన్నవారు, శస్త్రచికిత్సల కారణంగా రక్తం కోల్పోయిన వారు కూడా కాకరకాయ తినకూడదు.

## 4వ టెస్ట్‌కు లాంగ్ గ్యాప్.. ఎందుకో తెలుసా?




భారత్, ఇంగ్లాండ్ మధ్య జరుగుతోన్న 5 మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్‌లో భాగంగా మూడు మ్యాచ్‌లు పూర్తయ్యాయి. టెండూల్కర్-ఆండర్సన్ టెస్ట్‌లో భాగంగా మొదటి మ్యాచ్‌లో ఇంగ్లాండ్ 5 వికెట్ల తేడాతో విజయం సాధించగా, రెండో టెస్ట్‌లో భారత్ 336 పరుగుల భారీ విజయాన్ని నమోదు చేసింది. మూడో మ్యాచ్‌లో ఇంగ్లాండ్ 22 పరుగుల తేడాతో విజయం సాధించింది. దీంతో, ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో ఇంగ్లాండ్ 2-1 ఆధిక్యంలో ఉంది.ఈ సిరీస్‌లో ఇంకా రెండు మ్యాచ్‌లు మిగిలి ఉన్నాయి. ఈ మ్యాచ్‌లు సిరీస్‌ను నిర్ణయించేవి. అంటే, ఇంగ్లాండ్ తదుపరి మ్యాచ్‌లో గెలిస్తే, ఆ టీం సిరీస్‌ను కైవసం చేసుకోవచ్చు. మరోవైపు, సిరీస్ విజయాన్ని సజీవంగా ఉంచుకోవాలంటే, టీం ఇండియా తదుపరి మ్యాచ్‌లో గెలవాలి. కాబట్టి, రెండు జట్ల మధ్య తదుపరి ముఖాముఖి ఎప్పుడు జరుగుతుందో చూద్దాం.

4వ ఇండో-ఇంగ్లాండ్ టెస్ట్ ఎప్పుడు జరుగుతుంది?

భారత్ వర్సెస్ ఇంగ్లాండ్ మధ్య 4వ టెస్ట్ మ్యాచ్ జులై 23 నుంచి ప్రారంభమవుతుంది. అంటే మూడవ, నాల్గవ టెస్ట్‌ల మధ్య 8 రోజుల విరామం ఉంటుంది. ఈ ఎనిమిది రోజుల విరామం తర్వాత, రెండు జట్లు జులై 23 నుంచి మాంచెస్టర్‌లోని ఓల్డ్ ట్రాఫోర్డ్ మైదానంలో మైదానంలోకి దిగుతాయి.

ఈ మ్యాచ్‌లో టీం ఇండియా గెలిస్తే సిరీస్‌ను సమం చేయవచ్చు. చివరి టెస్ట్ మ్యాచ్ డూ ఆర్ డైగా మారనుంది. ఈ క్రమంలో 4వ టెస్ట్ మ్యాచ్ టీం ఇండియాకు డూ ఆర్ డై మ్యాచ్‌గా మారింది.

ఓల్డ్ ట్రాఫోర్డ్‌లో టీం ఇండియా గెలిస్తే, జులై 31 నుంచి ప్రారంభమయ్యే చివరి టెస్ట్ మ్యాచ్ ఫైనల్ మ్యాచ్ అవుతుంది. మాంచెస్టర్, కెన్నింగ్టన్ ఓవల్‌లలో గెలిచి ఇంగ్లాండ్‌లో టెస్ట్ సిరీస్‌ను టీం ఇండియా గెలుస్తుందో లేదో చూడాలి.

ఇంగ్లాండ్ టెస్ట్ జట్టు: జాక్ క్రాలే , బెన్ డకెట్, ఓల్లీ పోప్, జో రూట్, హ్యారీ బ్రూక్, బెన్ స్టోక్స్ (కెప్టెన్), జామీ స్మిత్ (వికెట్ కీపర్), క్రిస్ వోక్స్, బ్రైడాన్ కార్స్, జోఫ్రా ఆర్చర్, జామీ ఓవర్టన్, జోష్ టోంగ్, సామ్ జేమ్స్ కుక్, గస్ అట్కిన్సన్, జాకబ్ బెథెల్.

భారత టెస్టు జట్టు: యశస్వి జైస్వాల్ , కేఎల్ రాహుల్, కరుణ్ నాయర్, శుభ్‌మన్ గిల్ (కెప్టెన్), రిషబ్ పంత్ ( వికెట్ కీపర్ ), నితీష్ కుమార్ రెడ్డి, రవీంద్ర జడేజా , వాషింగ్టన్ సుందర్ , ఆకాశ్ దీప్, జస్ప్రీత్ బుమ్రా, మహ్మద్ సిరాజ్, అర్షిద్ జురేల్ , పర్షిద్ జురేల్ , పర్షిద్ జురేల్ అభిమన్యు ఈశ్వరన్, శార్దూల్ ఠాకూర్, కుల్దీప్ యాదవ్.




Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9912580066,RNI APTEL/2012/45237..